మెడికల్ మాఫియాపై చర్యలు తీసుకోవాలి : ఏఐవైఎఫ్ డిమాండ్

విశాలాంధ్ర-శ్రీకాకుళం టౌన్ : జిల్లా స్థాయిలో జరుగుతున్న మెడికల్ మాఫియా ను అరికట్టాలని ఏఐవైఎఫ్ రాష్ట్ర సహాయ కార్యదర్శి మొజ్జాడ యుగంధర్, జిల్లా ప్రధాన కార్యదర్శి కొన్న శ్రీనివాసరావు లు డిమాండ్ చేశారు. స్థానిక ఎన్‌ఆర్ దాసరి క్రాంతి భవన్‌లో మంగళవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ ప్రైవేట్ మెడికల్ హాస్పిటల్స్ నిబంధనలకు విరుద్ధంగా వేలాది రూపాయలు పేద ప్రజల దగ్గర వసూలు చేస్తు మెడికల్ మాఫియా ముఠాగా శ్రీకాకుళం జిల్లాని తయారు చేశారని, ఏ ప్రైవేట్ ఆసుపత్రి దగ్గర చూసిన ల్యాబ్, హాస్పిటల్ టెస్టులకు సంబంధించి ధరల పట్టికను డిస్ప్లే లేకుండా నిబంధనలకు విరుద్ధంగా వేలాది రూపాయలు వసూలు చేస్తూ, ఒకే రకమైన పేర్లతో అక్షరాలు మార్చి నాసిరకం బోగస్ మందులను విచ్చలవిడిగా జిల్లాలో విక్రయిస్తూ ఉన్నారని, ఫార్మా కంపెనీలు, మెడికల్ ఏజెన్సీలు పెద్ద ఎత్తున కమిషన్లు ఇస్తూ కొన్ని రకాల మందులను మాత్రమే మెడికల్ షాపులలో, హాస్పిటల్లో అందుబాటులో ఉంచుతున్నారని, వైద్యం అంటే సేవ చేయడం అన్న మాట ప్రక్కన పెట్టి వ్యాపారాన్ని కొనసాగిస్తున్నారన్నారు. పేద, బడుగు బలహీనవర్గాల ప్రజల అమాయకత్వాన్ని అలుసుగా తీసుకొని లక్షలాది రూపాయలు దండుకుంటున్న పరిస్థితి శ్రీకాకుళం జిల్లాలో ఎక్కువైందని, వెంటనే జిల్లాలో ఉన్న హాస్పిటల్స్, ల్యాబ్స్, మెడికల్ షాపుల ఏజెన్సీలపై జిల్లా వైద్యశాఖ అధికారులు దాడులు నిర్వహించి జిల్లాలో జరుగుతున్న మెడికల్ మాఫియాను అరికట్టేందుకు ప్రత్యేక చర్యలు చేపట్టాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో ఏఐవైఎఫ్ జిల్లా సహాయ కార్యదర్శి ఎ.రాము, ఏఐవైఎఫ్ నాయకులు అరవింద్, పవన్, రాము, కర్ణ వీరుడు తదితరులు పాల్గొన్నారు.

1న ఎపీటీఎఫ్ ధర్నా

విశాలాంధ్ర-మందస : సుదీర్ఘకాలంగా పెండింగ్‌లో ఉన్న ఉపాధ్యాయ, విద్యారంగ సమస్యలు పరిష్కారం కోసం జిల్లా కలెక్టరేట్ ఎదుట ఫిబ్రవరి 1వ తేదీన ధర్నా నిర్వహిస్తున్నామని, దీనికి ఉపాధ్యాయులందరు పాల్గొని విజయవంతం చేయాలని ఎపిటిఎఫ్ మందస శాఖ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు ఎస్.కిరణ్‌కుమార్, కర్రి సుందరరావులు తెలిపారు. మంగళవారం పాఠశాల విరామ సమయంలో కరపత్రం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ పెండింగ్ బకాయిలు చెల్లింపులు, నూతన పిఆర్‌సి అమలు, పాత పింఛను విధానం పునరుద్ధరణ తదితర సమస్యలు పరిష్కారం కోసం ఈ ధర్నా నిర్వహిస్తున్నామన్నారు. కార్యక్రమంలో ఎపిటిఎఫ్ నాయకులు గవ్వ భీమారావు, ఎస్.గణేశ్వరరావు, ఎన్.ఢిల్లీశ్వరరావు, సుశాంత్‌కుమార్ రౌలో, ఆర్.లక్ష్మణరావు, డి.వైకుంఠరావు, బి.మురళీమోహన్, డి.మోహనరావు, ఎం.చిత్రసేను, ఎస్.అప్పలరాజులు పాల్గొన్నారు.

అక్కచెల్లెమ్మల జీవితాల్లో వెలుగులు... వైయస్‌ఆర్ ఆసరా

విశాలాంధ్ర-సంతబొమ్మాళి : అక్కచెల్లెమ్మల జీవితాల్లో వెలుగులు వై ఎస్ ఆర్ ఆసరా అని ఎమ్మెల్సీ దువ్వాడ శ్రీనివాసరావు, రాష్ట్ర కళింగ కార్పొరేషన్ చైర్మన్ పెదాడ తిలక్‌లు అన్నారు. మండల పరిషత్ అధ్యక్షులు మేరుగు. రాజేశ్వరి అప్పారావు అధ్యక్షతన వై ఎస్ ఆర్ ఆసరా నాలుగో విడత పంపిణీ కార్యక్రమం ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, ప్రభుత్వ చేస్తున్న కార్యక్రమాలను వివరిస్తూ సంతబొమ్మాళి మండలంలో 1523 స్వయం సహాయక సంఘాలలో 16632.మంది మహిళలకు రూ.10,60,41,325 పది కోట్ల అరవై లక్షల నలభై ఒక వేల మూడు వందల ఇరవై నాలుగు రూపాయలు నేరుగా వారి ఖాతాలోకి ప్రభుత్వం జమ చేస్తున్నట్లు అన్నారు. ముఖ్యమంత్రి చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. వైఎస్‌ఆర్ విగ్రహాన్ని ప్రతిష్టించారు. ఈకార్యక్రమంలో సంతబొమ్మాళి జెడ్పీటీసీ సభ్యులు పాల వసంతరెడ్డి, పిఎసిఎస్ అధ్యక్షులు కెల్లి జగన్నాయకులు (గోవిందరావు), మండల జేసీయస్ కన్వీనర్ మోడి. భాస్కర్‌రెడ్డి, వైస్ ఎంపీపీ సభ్యులు నక్క చింతామణి భీమారావు, పొందల. తులసమ్మ, కోటబొమ్మాళి జెడ్పీటీసీ సభ్యులు దుబ్బ. వెంకటరావు , ఎంపీపీ సభ్యులు రోణంకి. ఉమా మల్లయ్య, నందిగాం మండలం ఎంపీపీ నడుపూరి శ్రీరామ్మూర్తి, సంతబొమ్మాళి మండల సర్పంచ్‌లు ఎంపీటీసీలు పిలక బృందా రవికుమార్ రెడ్డి, పరపటి సునీత శ్రీనివాసరెడ్డి, సురాడ రజారావు, దూబ లక్ష్మీ వేణుగోపాల్ రాజ్, వెలుగు ఏసీ శ్రీరాములు పాల్గొన్నారు.

చిత్రలేఖనంలో విద్యార్థులు రాణించాలి

ప్రధాన ఉపాధ్యాయులు కోత చైతన్య

విశాలాంధ్ర-సంతబొమ్మాళి : విద్యార్థులు చిత్రలేఖనం పోటీల్లో రాణించాలని దండు గోపాలపురం ప్రభుత్వ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు కోత చైతన్య అన్నారు. రిలయన్స్ ట్రెండ్స్ ఆధ్వర్యంలో కిడ్స్ ఆర్ట్స్ కాంటెస్ట్ పేరుతో విద్యార్థులకు ఆ సంస్థ ప్రతినిధులు గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకుని చిత్రలేఖనం పోటీలను నిర్వహించారు. ఈ సందర్భంగా గెలుపొందిన విద్యార్థులకు మంగళవారం పాఠశాలలో బహుమతులు పంపిణీ చేశారు. ఈకార్యక్రమంలో ఉపాధ్యాయులు తూట భాస్కరరావు, వీరభద్రరావు, లక్ష్మీకాంతం, తిరుపతిరావు, ఆదికేశవరెడ్డి, లక్ష్మి, నాగేశ్వరరావు, పార్వతి, ఉమ, రాము, చిన్నారావు, మురళీధరరాజు, విజయలక్ష్మి, రవికుమార్, మార్కండేయులు, క్రిష్ణవేణి, రోజా పాల్గొన్నారు.

అచ్చెన్నాయుడు సమక్షంలో వైకాపా నుంచి టీడీపీలోకి..

విశాలాంధ్ర-కోటబొమ్మాళి: తెలుగుదేశం పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు, టెక్కలి శాసన సభ్యులు కింజరాపు అచ్చెన్నాయుడు సమక్షంలో నిమ్మాడ తన క్యాంపు కార్యాలయంలో పలువురు వైకాపా నాయకులు, కార్యకర్తలు టిడిపిలో చేశారు. వీరికి అచ్చెన్నాయుడు పార్టీ కండువ వేసి పార్టీలోకి ఆహ్వానించారు. పార్టీలో చేరినవారిలో సంతబొమ్మాళి మండలం ఆకాశలక్కవరం గ్రామపంచాయతీకి చెందిన సుగ్గు రమేష్ ఆయన అనుచర కుటుంబాలు అచ్చెన్నాయుడు సమక్షంలో టీడిపి తీర్థం పుచ్చుకున్నారు. అలాగే టెక్కలి మండలం లింగాలవస పంచాయతీ సన్యాసిపేట గ్రామం నుంచి జెన్ని లచ్చయ్య, సింగువలస సింహాచలం, పున్నయ్య, జన్ని మనోజ్‌కుమార్, మధు, దిలీఫ్, వెంకటేష్, దుర్గారావు, మధు తదితర 25 కుటుంబాలు అచ్చెన్నాయుడు సమక్షంలో పార్టీలో చేరారు. సంతబొమ్మాళి మండలం మూలపేట పంచాయతీ విష్ణుచక్రం గ్రామానికి చెందిన జీరు బాబురావు, జీరు శ్యామలరావు, గిన్ని శ్రీను తదితరులు అచ్చెన్నాయుడు సమక్షంలో పార్టీలో చేరారు. వీరితో అచ్చెన్నాయుడు మాట్లాడుతూ ప్రతి ఒక్కరు తెలుగుదేశం పార్టీ అధికారంలోకి వచ్చేంతవరకు కష్టపడి పనిచేయాలని ఆయన కోరారు. కాగా మండలం హరిశ్చంద్రపురం పంచాయతీ హరిశ్చంద్రపురం, వింజాంపాడు గ్రామాలనుంచి మాజీ సర్పంచ్ పూజారి శైలజతో కలిసి టిడిపి నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో అచ్చెన్నాయుడు మర్యాదపూర్వకంగా కలిశారు.

జాతీయస్థాయి స్కేటింగ్‌లో సత్తా చాటిన 'పొట్నూరు అనిరుద్'

విశాలాంధ్ర-మెళియాపుట్టి : సాధించాలనే లక్ష్యంతో కూడిన పట్టుదలతో, కృషి, ప్రయత్నం ఉంటే మనిషి దేన్నైనా సాధించగలరని పెద్దలు చెప్పిన అక్షర సత్యానికి లోబడి విద్యార్థులతో పాటు తాను నచ్చి ఇష్టపడి లక్ష్యాన్ని ఏర్పాటు చేసుకొని స్కేటింగ్ పోటీలలో మెళియాపుట్టి గ్రామానికి చెందిన విద్యార్థి జాతీయస్థాయిలో రాణించి అందరి మన్నల్ని పొంది అబ్బురపరిచాడు. దీనికి సంబంధించి వివరాల్లోకి వెళ్తే మెళియాపుట్టి గ్రామానికి చెందిన విద్యార్థి పొట్నూరు అనిరుద్‌కుమార్ స్కేటింగ్ విభాగంలో జాతీయస్థాయిలో తమ కుమారుడు రాణించాడని తల్లిదండ్రులు పొట్నూరు నవీన్ కుమార్, మీనాక్షిలు మంగళవారం వారు అందించిన వివరాలు ఇలా ఉన్నాయి. విశాఖపట్నంలోని ఓ ప్రైవేటు పాఠశాలలో ఏడవ తరగతి చదువుతున్న తమ కుమారుడు పొట్నూరు అనిరుధ్ కుమార్ చదువుతోపాటు స్కేటింగ్‌లో రాణిస్తుండడంతో వెంకటనారాయణ ఆధ్వర్యంలో ప్రత్యేక శిక్షణ ఇప్పించామని ఈ క్రమంలో ఇటీవల తిరుపతిలో రాష్ట్రస్థాయిలో గెలుపొంది అనంతరం కోయంబత్తూరులో నిర్వహించిన జాతీయస్థాయిలో సైతం ప్రతిభ కనబరిచారని వారు సంతోషాన్ని వ్యక్తపరిచారు. చదువుతోపాటు తనకు నచ్చిన రంగంలో ఉన్నత శిఖరాలను అధిరోహించి పది మందికి ఆదర్శంగా నిలవాలని తమ కోరుకున్నట్టు తల్లిదండ్రులు, కుటుంబ సభ్యులు, బంధువులు, గ్రామస్తులు కోరుకుంటూ జాతీయస్థాయిలో స్కేటింగ్ విభాగంలో జాతీయస్థాయిలో రాణించిన అనిరుద్ కుమార్‌కు అభినందనలు తెలియజేశారు.

రాష్ట్రాన్ని మోసం చేస్తున్న బీజేపీ

విశాలాంధ్ర-శ్రీకాకుళం టౌన్: ప్రత్యేక హెూదా విభజన హామీలు అమలు చేయకుండా బిజెపి రాష్ట్రానికి ద్రోహం చేసిందని ప్రత్యేక హెూదా సాధన సమితి జిల్లా అధ్యక్షులు జి నర్సు నాయుడు, సిపిఎం జిల్లా కార్యదర్శి డి.గోవిందరావు, ఏఐవైఎఫ్ రాష్ట్ర సహాయ కార్యదర్శి ఎం.యుగంధర్, ఏఐటీయూసీ గౌరవ సలహాదారు చిక్కాల గోవిందరావు, సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి పి తేజేశ్వరరావు, రైతు సంఘం జిల్లా కార్యదర్శి కే మోహనరావులు విమర్శించారు. ప్రత్యేక హెూదా విభజన హామీల అమలు చేయాలని కోరుతూ మున్సిపల్ కార్యాలయం దగ్గర గాంధీ విగ్రహం వద్ద ప్రత్యేక హెూదా సాధన సమితి ఆధ్వర్యంలో మంగళవారం నిరసన దీక్ష చేపట్టారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విభజన హామీలను అమలు చేయాలని, ఉత్తరాంధ్ర రాయలసీమకు కేబీకే, బుందేల్‌ఖండ్ తరహాలో ప్రత్యేక ప్యాకేజీ ను విడుదల చేయాలని, సంపూర్ణ విశాఖ రైల్వే జోన్ ఏర్పాటు చేయాలని, విభజన హామీల్లో భాగంగా అనేక కేంద్ర విద్యాసంస్థలు నెలకొల్పాలని, వాటికి అవసరమైన నిధులను కూడా సమకూర్చాలని, విశాఖపట్నం చెన్నై కారిడార్‌ను అభివృద్ధి పరచాలని, విభజన చట్టం ప్రకారం ఉమ్మడి ఆస్తులు పంపకాలు జరిపి రాష్ట్రానికి న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. రాష్ట్రానికి ద్రోహం చేసిన బిజెపికి వైసిపి, టిడిపి జనసేన మద్దతు పలకడం దుర్మార్గమైన చర్యని వారు విమర్శించారు. రాష్ట్రంలో వైసిపి టిడిపి దూషించుకుంటాయని కేంద్రంలో బిజెపి పంచన చేరుతాయని వారు విమర్శించారు. ప్రత్యేక హెూదా విభజన హామీల కోసం ఎందుకు మాట్లాడటం లేదని వారు ప్రశ్నించారు. ఉత్తరాంధ్ర రాయలసీమ వెనుకబడిన ప్రాంతాలకు ప్రత్యేక ప్యాకేజీ ఇస్తామని పోలవరం ప్రాజెక్టు జాతీయ ప్రాజెక్టుగా గుర్తిస్తామని హామీలు నేటికీ నెరవేరలేదని వారు విమర్శించారు.

ప్రజాధనంతో నిర్మించుకున్న విశాఖ స్టీల్‌ప్లాంట్‌ను కార్పొరేట్లకు అప్పజెప్పడానికి బీజేపీ పూనుకుంటుందని, స్టీల్ ప్లాంట్ ప్రైవేటీకరణ ఆపాలని స్టీల్‌ప్లాంట్‌కు ప్రత్యేక ఘనులు కేటాయించాలని డిమాండ్ చేశారు. రాష్ట్రానికి ద్రోహం చేసిన బిజెపి దానికి మద్దతు పలుకుతున్న పార్టీలకు, ప్రజలకు గుణపాఠం చెప్పాలని వారు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఏఐవైఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి కొన్న శ్రీనివాసరావు, సిఐటియు జిల్లా కోశాధికారి అల్లు.సత్యనారాయణ, ఆల్ పెన్షనర్స్, అండ్ రిటైర్డ్ పర్సన్ అసోసియేషన్ జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు డి.పార్వతీశం, ఎం. ఆదినారాయణమూర్తి, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు ఎస్.ప్రసాద్,జి సింహాచలం, బిఎస్ఎన్ఎల్ ఎంప్లాయిస్ యూనియన్ నాయకులు ఎం. గోవర్ధనరావు, జన విజ్ఞాన వేదిక జిల్లా నాయకులు కె .అప్పారావు, ఏ ఐవైఎఫ్ నాయకులు రాము, కర్ణ, అరవింద్, పవన్, రాంజీ, కిషోర్, కాంగ్రెస్ నాయకులు కేవి ఎల్ఎస్ ఈశ్వరి, వివిధ ప్రజా సంఘాల ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

రైతు శ్రేయస్సు కోరేది వైసీపీ ప్రభుత్వం : మంత్రి డా.సీదిరి

విశాలాంధ్ర- పలాస : రైతు శ్రేయస్సు కోరేది ప్రభుత్వం వైసీపీ ప్రభుత్వమని, రైతుల మేలే ధ్యేయంగా ముఖ్యమంత్రి జగన్మోహనరెడ్డి పని చేస్తున్నారని రాష్ట్ర మత్స్య, పశుసంవర్ధక శాఖా మంత్రి డాక్టర్ సీదిరి అప్పలరాజు అన్నారు. మంగళవారం పలాస మండల పరిషత్ ప్రాంగణంలో కోటి రూపాయల వ్యయంతో నిర్మించిన పిఎసిఎస్ నూతన భవనాన్ని మంత్రి డాక్టర్ సీదిరి అప్పలరాజు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పిఎసిఎస్ కార్యాలయం అద్దె భవనంలో చాలీచాలని వసతులతో ఉండడంతో కొత్త భవనం నిర్మాణానికి ఆలోచన చేయగా డిసిసిబి తాము నిధులు అందిస్తామని చెప్పడంతో మండల పరిషత్ కార్యాలయం ఆవరణలో దీనిని నిర్మాణం చేయడానికి శ్రీకారం చుట్టి పిఎసిఎస్‌కు శాశ్విత భవనం అందించామన్నారు. నాటి కల జగనన్న దయవలన నేటికి నెరవేరిందన్నారు. రైతులకు పూర్తిస్థాయిలో సేవలందించేందుకు ఈ భవనం నిర్మించడానికి ఎంపిపి సహకారం ఎంతో ఉందని, పిఎసిఎస్ అధ్యక్షులు పైల వెంకటరావు అడిగిన స్థలం అందించడంతో భవన నిర్మాణం పూర్తి చేశామన్నారు. అదే విధంగా పిఎసిఎస్ ఆధ్వర్యంలో పెట్రోల్ బంక్ ఏర్పాటు చేసుకుంటామంటే స్థలం మంజూరు చేయడం జరిగిందన్నారు. భవిష్యత్‌లో పిఎసిఎస్ ఆధ్వర్యంలో ఇదే గోదాంలో కోల్డ్‌స్టోరేజి ఏర్పాటు తమ శాఖ నుంచి 50శాతం రాయితీ నిధులు అందించడం జరుగుతుందన్నారు. కార్యక్రమంలో జిల్లా డిసిసిబి చైర్మన్ కరిమి రాజేశ్వరరావు, పలాస, వజ్రపుకొత్తూరు పిఎసిఎస్ అధ్యక్షులు పైల చిట్టి, దువ్వాడ మధుకేశ్వరరావు, ఎంపిపి ప్రతినిధి ఉంగ సాయిక్రిష్ణ, పలాస, మందస ఎంపిపిలు ఉంగ ప్రవీణ, డొక్కరి దానయ్య, జెడ్‌పి వైస్‌చైర్మన్ ప్రతినిధి పాలిన శ్రీనివాసరావు, పిఎసిఎస్ మాజీ అధ్యక్షులు చింతాడ మాధవరావు, వ్యవసాయ అడ్వాయిజరీ బోర్డు చైర్మన్ గొర్లె వేణు, మాజీ ఎంపిపిలు బత్తిన హేమేశ్వరరావు, కొయ్య శ్రీనివాసరెడ్డి, తహశీల్దార్ ఎల్.మధుసూధనరావు, ఎంపిడివో ఎన్.రమేష్‌నాయుడు, పలాస పిఎసిఎస్ సి.ఇ.వో శ్రీనివాసరావులు పాల్గొన్నారు.

సుప్రీం తీర్పు జగన్‌రెడ్డికి చెంపపెట్టు : ఎమ్మెల్యే డాక్టర్ అశోక్

విశాలాంధ్ర-సోంపేట : ప్రభుత్వ వైఫల్యాలను ఎత్తి చూపిస్తున్నందుకు ప్రతిపక్ష నేత చంద్రబాబు నాయుడుపై అనవసరమైన కేసులు పెట్టి వేధించాలని ప్రయత్నిస్తున్న ముఖ్యమంత్రి జగన్‌రెడ్డికి సోమవారం సుప్రీంకోర్టు వెలువరించిన తీర్పు ప్రభుత్వానికి చెంపపెట్టు అని ఇచ్ఛాపురం ఎమ్మెల్యే డాక్టర్ బెందాళం అశోక్ పేర్కొన్నారు. ఈ మండలం బారువ మేజర్ పంచాయతీలో మంగళవారం మాజీ సర్పంచ్ దున్న గురుమూర్తి ఆధ్వర్యంలో సుమారు 70 కుటుంబాలు ఎమ్మెల్యే అశోక్ సమక్షంలో తెలుగుదేశం పార్టీలో చేరాయి. పార్టీలో చేరిన వారిని కండువాలు వేసి సాదరంగా ఆహ్వానించారు. ఈసందర్భంగా జరిగిన సమావేశంలో ఎమ్మెల్యే అశోక్ మాట్లాడుతూ ఇన్నర్ రింగ్‌రోడ్డు కేసులో ప్రభుత్వానికి ఎదురుదెబ్బ తగిలిందని పేర్కొన్నారు. అధికార గర్వంతో ముఖ్యమంత్రి జగన్‌తోపాటు ఆయన అనుయా యులు చంద్రబాబుపై పేస్తున్న కేసులు ఏఒక్కటి నిలబడవని అన్నారు. బెయిల్ విషయంలో హైకోర్టు ఇచ్చిన తీర్పునే సమర్థించడం గమనార్హమన్నారు. ఇప్పటికైనా చేస్తున్న తప్పులను ప్రభుత్వం గుర్తించా లన్నారు. నిజం గెలవడానికి ఆలస్యం కావచ్చేమోగాని తప్పకుండా న్యాయస్థానాల్లో చంద్రబాబు విజయం సాధిస్తారని ధీమా వ్యక్తం చేశారు. రాష్ట్రంలో పరిపాలన అస్తవ్యస్తంగా మారిందని విమర్శించారు. ఆంధ్రప్రదేశ్‌లో మహిళలపై నేరాల్లో ఆంధ్రరాష్ట్రం దేశంలో 6వస్థానంలో నిలవడం సిగ్గుచేటన్నారు. వైసిపిలో అధిష్టానం తీరుపై నేతలు అసంతృప్తికి గురై వైకాపాను వీడి టీడీపీలో చేరుతున్నారని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మండల టీడీపీ అధ్యక్షుడు మద్దిల నాగేశ్వరరావు, సూరాడ చంద్రమోహన్, చిత్రాడ శ్రీను, మద్దు గురుమూర్తి, మద్దు కుమార్, రాజేష్ ఖన్నా, దున్న సత్యం, పిఎం సూర్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

మహాత్ముని సందేశాన్ని ఆచరించాలి

విశాలాంధ్ర-హిరమండలం/పాతపట్నం : జాతి పిత మహాత్మా గాంధీ కలలు కన్న స్వరాజ్యం రాష్ట్ర ముఖ్య మంత్రి వై ఎస్ జగన్ మోహన్ రెడ్డితోనే సాధ్యమని పాత పట్నం నియోజకవర్గ ఎమ్మెల్యే రెడ్డి శాంతి అన్నారు. మంగళవారం ఉదయం జాతిపిత మహాత్మాగాంధీజీ వర్ధంతి సందర్భంగా పాతపట్నం మండల కేంద్రంలోని పాత పట్నం మేజర్ పంచాయతీ లోని కోర్టు జంక్షన్ నందుగల గాంధీజీ విగ్రహానికి పూలమాలలు వేసి శాసన సభ్యురాలు రెడ్డి శాంతి వైస్సార్సీపీ నాయకులతో కలసి ఘన నివాళులు అర్పించారు. ఈసందర్బంగా ఎమ్మెల్యే శాంతి మాట్లాడుతూ గాంధీ జీ జీవితం ఎప్పటికీ ఆదర్శ నీయమే నని గాంధీజీ చూపిన శాంతి మార్గంలో ప్రతీ ఒక్కరూ నడవాలని గాంధీజీ మార్గం సత్ ప్రవర్తనమార్గమన్నారు. గాంధీజీ కలలు కన్న స్వరాజ్యం మన రాష్ట్ర ముఖ్య మంత్రి వై ఎస్ జగన్ మోహన్ రెడ్డి తోనే సాధ్యపడుతుందని ఈ సందర్భంగా ఎమ్మెల్యే అన్నారు.

కోటబొమ్మాళి : సత్యం, అహింసా అనే అయుధాలతో ప్రపంచానికి కొత్తదారి

చూపిన మహాత్ముడని ఆయన మార్గంలో మనమంతా ప్రయనించాలని టిడిపి రాష్ట్ర అధ్యక్షుడు, టెక్కలి శాసన సభ్యులు కింజరాపు అచ్చెన్నాయుడు అన్నారు. మంగళవారం మహాత్మగాంధీ 76 వర్ధంతి సందర్బంగా మండలం నిమ్మాడ తన క్యాంపు కార్యాలయంలో టిడిపి శ్రేణులతో కలిసి గాంధీజీ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పూజ్య బాపూజీ కలలను సాకారం చేయటానికి ప్రతి ఒక్కరు నడుము బిగించాలని, గ్రామ సీమలు అభివృద్ధికి పూజ్యభాపూజీ వేసిన బాటలు మార్గదర్శికమన్నారు. ఈ కార్యక్రమంలో టెక్కలి టిడిపి మండల పార్టీ అధ్యక్షుడు బగాది శేషు, టెక్కలి పట్టణ పార్టీ అధ్యక్షుడు లవకుమార్, మండలం తెలుగుయువత అధ్యక్షుడు కోళ్ళ కామేష్, ముఖ్య నాయకులు, సంతబొమ్మాళి టిడిపి నాయకులు మెండ అప్పారావు తదితరులు ఉన్నారు. అలాగే కోటబొమ్మాళి మండలం సరియాబొడ్డపాడు, విశ్వనాథపురం, జర్జంగి, నందిగా మండలం పెంటూరు, టెక్కలి మండలం భగవాన్‌పురం, తోలుసూరుపల్లి , సంతబొమ్మాళి మండలం మేఘవరం, హెచ్‌ఎన్‌పేట తదితర గ్రామాలకు చెందిన టిడిపి నాయకులు అచ్చెన్నాయుడును మర్యాదపూర్వకంగా కలిశారు. తమ సమస్యలు తెలియజేశారు. అలాగే అరుకు నియోజకవర్గం టిడిపి ఇన్‌చార్జీ ధన్ను దొర, పార్టీ నాయకులు అచ్చెన్నాయుడును తన కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిసి అరుకు నియోజకవర్గంలో పార్టీ పరిస్థితి, తదితర అంశాలను మాట్లాడారు.

శ్రీకాకుళం : నగరంలోని ఎల్ఐసి కార్యాలయం ప్రక్కన ఉన్న కాకినాడ ఆదిత్య మహిళా డిగ్రీ కళాశాలలో జాతిపిత గాంధీజీ వర్ధంతిని ఘనంగా నిర్వహించారు. కళాశాల డైరెక్టర్ బిఎస్ చక్రవర్తి, ప్రిన్సిపాల్ కె.శివశంకర్ కళాశాలలోని గాంధీజీ విగ్రహా నికి పూలమాలవేసి అంజలి ఘటించారు. శివశంకర్ మాట్లాడుతూ ఎంతో

ఉన్నత స్థానంలో ఉన్నా కూడా వాటిని విడిచిపెట్టి దేశ స్వాతంత్ర్యపోరాటం కోసం ముందుకు వచ్చారన్నారు. అలాంటి గొప్ప వ్యక్తిని స్మరించడం మన అందరి బాధ్యత అని అన్నారు. ఎన్ఎస్ఎస్ పిఓ మజ్జి శ్రీనివాసరావు మాట్లాడుతూ గాంధీజీ వర్ధంతిని పురష్కరించుకుని అమరవీరుల సంస్మరణ దినంగా కూడా జరుపుకుంటున్నామని విద్యార్థినిలకు వివరించారు. కార్యక్రమంలో కళాశాల ఎన్ ఎస్ ఎస్ ఎ పిఓ మౌనిక, లైబ్రేరియన్ కమల్ కుమార్, విద్యార్థినిలు పాల్గొన్నారు.

శ్రీకాకుళం: సత్యం, అహింస, శాంతి ఆయుధాలుగా చేసుకుని తన

పోరాటంతో భారతదేశానికి స్వాతంత్ర్యం తెచ్చిపెట్టిన మహనీయుడు మహాత్మా గాంధీ మార్గం అనుసరణీయమని జిల్లా బార్ అసోసియేషన్ అధ్యక్షులు, న్యాయ శ్రీ అవార్డు గ్రహీత డాక్టర్ ఎన్ని సూర్యారావు అన్నారు. జిల్లా బార్ అసోసియేషన్ భవనంలో గాంధీజీ వర్ధంతి వేడుకలను బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో మంగళవారం నిర్వహించారు. ముందుగా గాంధీజీ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం సూర్యారావు మాట్లాడుతూ సత్యమేవ జయతే అనే నినాదంతో గాంధీజీ సాధించిన బ్రిటిష్ వారిని దేశం నుండి తరిమికొట్టిన దీశాలి గాంధీజీ అన్నారు. ఈ కార్యక్రమంలో బోర్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి పొన్నాడ రాము, ఉపాధ్యక్షులు జి చంద్రమోహన్, సీనియర్ న్యాయవాదులు వాన కృష్ణచంద్, సనపల హరి, జల్లు తిరుపతిరావు, హరిప్రియ, కొంక్యాన్ సుభాష్, ఆగూరు ఉమామహేశ్వరరావు, చౌదరి లక్ష్మణరావు, ట్రెజరర్ ఏఎల్ నారాయణ, భవానీ ప్రసాద్ పి వి రమణ దయాల్, పాలిసెట్టి మల్లిబాబు, గేదెల ఇందిరా ప్రసాద్, ఎరుకోలు మురళీమోహన్, ఎన్ విజయకుమార్, పాడి సీతం నాయుడు తదితరులు పాల్గొన్నారు.

జిల్లా కలెక్టర్‌గా శ్రీకేష్ లాఠకర్ సేవలు నిరుపమానం

మాజీ డిప్యూటీ సీఎం ధర్మాన కృష్ణదాస్

విశాలాంధ్ర-అరసవల్లి: కలెక్టర్‌గా శ్రీకేష్ లాఠకర్ జిల్లా ప్రజల గుండెల్లో సుస్థిరమైన ప్రేమాభిమానాలను చూరగొన్నారని మాజీ డిప్యూటీ సీఎం, నరసన్నపేట శాసనసభ్యులు ధర్మాన కృష్ణదాస్ అన్నారు. బదిలీపై వెళ్తున్న జిల్లా కలెక్టర్ కు ఆయన వీడ్కోలు పలుకుతూ కలెక్టర్ కార్యాలయంలో మంగళవారం సాయంత్రం పుష్పగుచ్ఛాన్ని అందజేసి శాలువతో సత్కరించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ రెండున్నర ఏళ్లకు పైగా జిల్లాలో సేవలందించి ప్రభుత్వ అత్యంత ప్రాధాన్యత అంశాలైన నవరత్నాల పథకాలు అమలు చేయడంలోనూ, జిల్లాలో చేపట్టిన కీలక ప్రాజెక్టులు కార్యరూపం దాల్చడంలో ప్రత్యేక శ్రద్ధ వహించారన్నారు. ముఖ్యంగా కిడ్నీ రీసెర్చ్ ఆస్పత్రి నిర్మాణం, ఉద్దానం రక్షిత మంచినీటి ప్రాజెక్టు, మూలపేట పోర్టు విషయంలో ప్రత్యేక చొరవ చూపారన్నారు. సమగ్ర భూ సమగ్ర సర్వే, ఉపాధి హామీ పథకం అమల్లో రాష్ట్రంలో జిల్లా మొదటి స్థానంలో నిలిచేలా కృషి చేశారని ప్రశంసించారు. నాడు-నేడు, గ్రామస్థాయి సచివాలయాలు, రైతు భరోసా కేంద్రాలు, విలేజ్ హెల్త్ క్లినిక్లు నిర్మాణం, సచివాలయాలకు సోలార్ వెలుగులు, ఉద్దానం కిడ్నీ బాధితులకు డయాలసిస్ సేవలు తదితర వాటిలో సమర్థంగా, సమయస్ఫూర్తితో వ్యవహరించారని కొనియాడారు. ఐఏఎస్ గా ఉన్నత స్థానంలో ఎక్కడ పనిచేసినా జిల్లాపై ఇవే ప్రేమాభిమానాలు కురిపించాలని కృష్ణదాస్ కోరారు.

108లో బిడ్డకు జననం

విశాలాంధ్ర-మందస : మండలం కొండలోగాం పంచాయతీ అంబుగాం గ్రామానికి చెందిన సవర జ్యోతి అనే మహిళకు పురుడు నొప్పులు రావడంతో ఆశావర్కర్ సవర ధనలక్ష్మీ 108కు సమాచారం అందించారు. 108 అంబులెన్సు హుటాహుటిన సంఘటన స్థలానికి చేరుకొని గర్భిణీని ఆసుపత్రికి తీసుకు వెళ్తుండగా కైజోల గ్రామ సమీపంలో నొప్పులు ఎక్కువ కావడంతో మార్గ మధ్యలోనే ఇఎంటి జి.శంకర్, పైలట్ వి.మురళీమోహన్ పురుడు పోయగా పండంటి ఆడ బిడ్డ పుట్టింది. తల్లి, బిడ్డలు ఆరోగ్యంగా ఉన్నారని తెలిపారు.

డాక్టర్ బగ్గు ఆధ్వర్యంలో ఉచిత వైద్యం

విశాలాంధ్ర-పోలాకి : మత్స్యకార గ్రామంలో పలు ఆరోగ్య సమస్యలకు వైద్య సేవలు అందించినట్లు జనసేన మండల పార్టీ అధ్యక్షులు నందుపల్లి దండాశి తెలిపారు. మంగళవారం గుప్పిడిపేటలో గ్రామంలో మెగా వైద్య శిబిరం ఏర్పాటు చేయడం జరిగింది. ఈ కార్యక్రమం శ్రీకాకుళం బగ్గు సరోజినీ దేవి హాస్పిటల్ కు చెందిన బగ్గు శ్రీనివాసరావు ఆధ్వర్యంలో జరిగినట్లు చెప్పారు. ఈ వైద్య శిబిరంలో సుమారు 350 మంది బాధితులకు వైద్య పరిక్షలు చేసి ఉచితంగా మందులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా డాక్టర్ బృందానికి గ్రామస్తులు తరపున అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ నందిపిల్లి పైడితాత, గ్రామపెద్ద రైతపయ్య అప్పలస్వామి, రాజు, మల్లేష్, గ్రామ పెద్దలు యువత పాల్గొన్నారు.

ఘనంగా పాలపోలమ్మతల్లి వార్షికోత్సవం

విశాలాంధ్ర-సంతబొమ్మాళి : ఈ మండలము బోరుభద్ర గ్రామములో వేంచేసి యున్న శ్రీపాలపొలమ్మ తల్లి 4వ వార్షికోత్సవము మంగళవారం ఘనంగా జరిగింది. స్థానిక ప్రజలు, పెద్దలు, బోరుభద్ర యువకులు అద్వర్యంలో ప్రత్యేక పూజలు నిర్వహించినట్లు యువకులు తెలిపారు. ఈ సందర్భంగా మహా అన్న ప్రసాద కార్యక్రమం నిర్వహించారు. ఆలయ పూజారులు బాగిన్నాయుడు, రామచంద్రలు తల్లికి మంగళ హారతులు ఇచ్చి మహిళల చేత పసుపు కుంకుమ పూజలు చేయించారు. ఈ కార్యక్రమానికి సహకరించిన అందరికీ అభినందనలు తెలిపారు.

అన్నక్యాంటీన్‌కు రూ. 15వేలు వితరణ

విశాలాంధ్ర-కోటబొమ్మాళి: కోటబొమ్మాళి మండల కేంద్రంలోగల తెలుగుదేశం కార్యాలయం అవరణలో పేదల కోసం ఏర్పాటు చేసిన అన్న క్యాంటీన్‌కు విజయవాడకు చెందిన చెరుకూరు జగదీష్ మంగళవారం రూ. 15వేలును వితరణగా అందజేశారు. అన్న క్యాంటీన్ ద్వారా పేదప్రజలకు రూ. 5లకే భోజనం అందించే నేపధ్యంలో క్యాంటీను కావాల్సిన సామాగ్రిలో భాగంగా రూ.15లును విరాళంగా అందజేశానని ఆయన తెలిపారు. ఈ మొత్తాన్ని అన్నక్యాంటీను నిర్వాహకులు లాడి శ్రీనివాస్‌కు అందజేశారు.

కొత్తూరులో జనరిక్ మందులషాపు ప్రారంభం



విశాలాంధ్ర-కొత్తూరు : కొత్తూరు కోఆపరేటివ్ సొసైటీ ఆధ్వర్యంలో ప్రధాన మంత్రి ఓషాద్ జనరిక్ మందుల షాపును పాతపట్నం ఎమ్మెల్యే రెడ్డి శాంతి మంగళవారం ప్రారంభించారు చౌకగా, నాణ్యమైన మందులను ఈ జనరిక్ మందుల షాపుల్లో అమ్మకాలు జరుపుతారని ఎమ్మెల్యే రెడ్డి శాంతి అన్నారు. జిల్లాలో సొసైటీల అధ్వర్యంలో 4 జనరిక్ మందుల షాపులు మంజూరు అయితే అందులో కొత్తూరులో ప్రారంభించామని, ఈ మందుల షాపులో నాణ్యమైన మందులు ప్రజలకు తక్కువ ధరలో అందుబాటులో ఉంటాయని ఎమ్మెల్యే అన్నారు.

ప్రత్యక్ష రాజకీయాల్లోకి కంచరాన..!

విశాలాంధ్ర-పలాస : దివంగత నేతలు డాక్టర్ కణితి విశ్వనాథం, హనుమంతు అప్పయ్య దొర శిష్యుడు కంచరాన భుజంగరావు (బుజ్జి) ప్రత్యక్ష రాజకీయాల్లోకి రావాలని ఆయన అనుచరులు కోరుతున్నారు. నందిగాం మండలం, నరేంద్రపురం పంచాయతీ, పాత్రునివానిపేట చెందిన కంచరాన 2010 నుండి డాక్టర్ కణితి విశ్వనాథం శిష్యుడుగా, అనుచరుడుగా సుదీర్ఘ కాలంపాటు ఆయన అడుగుజాడల్లో నడుస్తూ పలాస నియోజకవర్గంలో అనేక అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టారు. డాక్టర్ కణితి ప్రోత్సాహంతో 750 కోట్ల తో పలాస మండలం రామకృష్ణాపురం వద్ద అప్పటి ఎమ్ ఎల్ ఏ దివంగత నేత జుత్తు జగన్నాయకులు సహకారం తో పవర్ గ్రిడ్ ప్రాజెక్టు స్థాపించడంలో కంచరాన బుజ్జి ఎనలేని కృషి చేసారని,ప్రాజెక్టు పనులు చేపట్టారని వారు గుర్తు చేశారు. దీంతో ఈ ప్రాంత అభివృద్ధికి, ఎంతో మంది నిరుద్యోగులకు ఉద్యోగ అవకాశాన్ని కల్పించడంలో ఈయన పాత్ర మరువలేనిదన్నారు. ఈ ప్రాంతంలో ఇండస్ట్రియల్ పార్క్ రావడానికి పవర్ గ్రిడ్ ప్రాజెక్ట్ ఏర్పాటు కారణమైందని భవిష్యత్తులో ఇండస్ట్రియల్ పార్క్ అభివృద్ధి చెందితే వేలాదిమంది నిరుద్యోగులకు ఉపాధి కల్పించే ప్రాంతంగా ఏర్పడుతుందని అన్నారు.బీజేపీ నాయకులు డాక్టర్ కణితి సహకారంతో వజ్రపుకొత్తూరు మండలాన్ని ఒక్క యూనిట్ గా తీసుకొని అప్పటి కేంద్ర ఆయిల్ మరియు గ్యాస్ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ తో కలిసి జిల్లాకు దాదాపు 80 వేల ఉజ్వల గ్యాస్ కలెక్షన్లు, బి.పి.యల్ కుటుంబాలకు ఉచితంగా అందించే విషయంలో కంచరాన బుజ్జి ప్రధాన పాత్ర పోషించారన్నారు. అప్పటి కేంద్ర జాతీయ రహదారుల మంత్రి నితిన్ ఘట్కారీతో డాక్టర్ కణితి విశ్వనాథం ద్వారా నరసన్నపేట యన్. హెచ్.16 ను ఇచ్ఛాపురం వరకు 6 లైన్లు చేయమని కోరగా నరసన్నపేట నుండి ఇచ్ఛాపురం వరకు 16 ఫ్లై ఓవర్ వంతెనలు మరియు సర్వీస్ రహదారులు మంజూరు చేయించడం ప్రధానంగా పలాస కు కంబిరిగాం బ్రిడ్జిని రావడంలో కంచరాన బుజ్జి కీలకపాత్ర పోషించారన్నారు. గత స్థానిక సంస్థల ఎన్నికలలో పలాస, నందిగాం మండలంలో అనేక మంది యువకులను సర్పంచులుగా, ఎంపీటీసీలుగా, పిఎసిఎస్ అధ్యక్షులుగా డాక్టర్ కణితి సహకారంతో కంచరాన రాజకీయంలో ముఖ్య పాత్ర పోషించారని, డాక్టర్ వైఎస్ రాజశేఖర్‌రెడ్డి మరణానంతరం 2012లో డాక్టర్ కణితి సమక్షంలో వైఎస్ఆర్ పార్టీలో చేరి నియోజకవర్గంలో వైఎస్ఆర్సిపి విజయానికి కంచరాన బుజ్జి ఎంతో కృషి చేశారన్నారు. వైయస్ జగన్మోహన్‌రెడ్డి జైలులో ఉన్నప్పుడు వైఎస్ షర్మిల చేపట్టిన పాదయాత్రలో డాక్టర్ కణితితో కలిసి పాదయాత్రను విజయవంతంగా నడిపించడంలో కంచరాన ముఖ్య పాత్ర పోషించారని ఆయన అనుచరులు గుర్తు చేశారు. అలాగే డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి చేపట్టిన పాదయాత్ర తో పాటు వైయస్ జగన్మోహన్ రెడ్డి ఓదార్పు యాత్రలో కూడా డాక్టర్ కణితి విశ్వనాథం గారితో కలిసి శ్రీకాకుళం జిల్లా చివరి వరకు పాదయాత్రలో కంచరాన బుజ్జి పాల్గొన్నారన్నారు. డాక్టర్ కణితి విశ్వనాథం అనుమతితో అప్పటి బిజెపి రాష్ట్ర అధ్యక్షులు శ్రీ కంభంపాటి హరిబాబు ద్వారా ప్రధాన మంత్రి ముద్ర యోజన జిల్లా కన్వీనర్ గా పనిచేసి జిల్లాలో అనేక మంది చిరు వ్యాపారులకు 10 లక్షల రూపాయల వరకు రుణాలు మంజూరు చేయడం తో సహా వారి వ్యాపార అభివృద్ధి కోసం మొదటి విడతగా కేంద్ర ప్రభుత్వం ద్వారా 75 కోట్ల రూపాయలు నిధులు రుణ సదుపాయం కల్పించడం లో కంచరాన కీలకపాత్ర పోషించారని అన్నారు. 2019 సార్వత్రిక ఎన్నికలలో డాక్టర్ సీదిరి అప్పలరాజు గెలుపు కోసం వైయస్ జగన్మోహన్ రెడ్డి సమక్షంలో వైఎస్ఆర్ సీపీలో చేరేందుకు డాక్టర్ కణితి విశ్వనాథంతో పాటు ఆయన అనుచర వర్గాలను కూడా ఒప్పించడం లో కంచరాన బుజ్జి ఎనలేని కృషి చేశారని, ఈయనకు పలాస నియోజకవర్గం,పలాస కాశీబుగ్గ మున్సిపాలిటీ తో పాటు నందిగాం మండలంలో అనేక పంచాయితీలలో ప్రజలతో మమేకం తోపాటు రాజకీయంగా మంచి పట్టు ఉందన్నారు. గతంలో స్వంత గ్రామంలో ఉన్న సమయంలో దివంగత నేత తెలుగుదేశం నాయకుడు కింజరాపు యుర్రంనాయుడు శిష్యుడుగా ఉండి విద్యార్థి దశలోనే రాజకీయంలో చురుకైన పాత్ర పోషించారని, యుర్రంనాయుడు ఉన్నంత కాలం నందిగాం మండలంలో అనేక అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టారని ఆయన మరణాంతరం మాజీ శాసనసభ్యులు దివంగత నేత హనుమంతు అప్పయ్యదొర ద్వారా పార్లమెంట్ మాజీ సభ్యులు డాక్టర్ కణితి విశ్వనాథం ముఖ్య అనుచరుడుగా చేరి సుదీర్ఘకాలం పాటు ఆయన అడుగుజాడల్లో నడుస్తూ ఈ ప్రాంత అభివృద్ధికి ఎంతో కృషి చేశారని అన్నారు. కంచరాన ప్రత్యక్ష రాజకీయాల్లోకి వస్తే డాక్టర్ కణితి అనుచరులకు బుజ్జి మార్గదర్శకుడవుతారని తాము భావిస్తున్నామన్నారు.

ఉన్నత లక్ష్యాలతో ముందుకు సాగాలి

విశాలాంధ్ర-వజ్రపుకొత్తూరు : విద్యార్థులు ఉన్నత లక్ష్యాలతో ముందుకు సాగాలని జిల్లా పరిషత్ వైస్‌ఛైర్పర్సన్ పాలిన శ్రావణి అన్నారు. మంగళవారం గోవిందపురం ప్రభుత్వ జూనియర్ కళాశాలలో నిర్వహించిన ఫ్రెషర్స్‌డే కార్యక్రమంలో ఆమె ముఖ్య అతిథిగా పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ కాలేజ్ విద్య జీవితాన్ని మలుపు తిప్పే సమయం అని దీన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.ఉత్తమ క్రమశిక్షణతో లక్ష్యసాధనకు కష్టపడి చదవాలని విద్యార్థులను కోరారు. శారీరకంగా మానసికంగా విద్యార్థులు నియంత్రణలో ఉండాలని విచక్షణతో వ్యవహరించాలని అన్నారు.ఈ సందర్భంగా జిల్లా పరిషత్ వైస్‌చైర్మన్‌ను, అధ్యాపకులను వివిధ పాఠశాలల ప్రధానోపాధ్యాయులను విద్యార్థులు ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా విద్యార్థులు పలు సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ రమేష్ కుమార్ పట్నాయక్, అధ్యాపకులు రూప్ సుందర్, తిరుపతి, శోభారాణి ప్రధానోపాధ్యాయులు హరిబాబు, తరకేశ్వర పండా, చంద్రశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

ప్రధానమంత్రి విశ్వకర్మ పథకాన్ని వినియోగించుకోవాలి

జిల్లా పరిషత్ సిఈఓ వెంకటరామన్

విశాలాంధ్ర-శ్రీకాకుళం: ప్రధాన మంత్రి విశ్వకర్మ పథకాన్ని అర్హులంతా సద్వినియోగం చేసుకోవాలని జిల్లా పరిషత్ సిఈఓ వెంకటరామన్ పిలుపునిచ్చారు. పిఎం విశ్వకర్మ పథకంపై మంగళవారం డిఆర్డిఎ సమావేశ మందిరంలో సెమినార్ కం ఒక రోజు అవగాహన కార్యక్రమం మాట్లాడుతూ విశ్వకర్మ పథకం ముఖ్య ఉద్దేశం వారి వారి వృత్తి పనులు చేసుకుంటున్న వారిని ప్రోత్సహించాలనే ఉద్దేశంతో ఈ పథకం ఏర్పాటు చేసినట్లు చెప్పారు. 18 రకాలైన కుల వృత్తులు వారిని గుర్తించినట్లు తెలిపారు. 3 లక్షల రూపాయలు వరకు రుణ సదుపాయం ఉంటుందని, వడ్డీ 5 శాతం మాత్రమే ఉంటుందన్నారు. అర్హత గల వారంతా విశ్వకర్మ పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలని పేర్కొన్నారు. ఔత్సాహికులకు వారి వారి నైపుణ్యాన్ని గుర్తించి తగు శిక్షణ ఇచ్చి వారి అభివృద్ధికి దోహదపడుతుందని తెలిపారు. ఎల్డీయం సూర్యకిరణ్ మాట్లాడుతూ విశ్వకర్మ పథకం శిక్షణకు హాజరైన వారికి మొదటి దశలో ఒక లక్ష రూపాయల రుణ ఇస్తుందన్నారు. 5 శాతం వడ్డీ తో రుణం తిరిగి చెల్లిస్తే తిరిగి మరోసారి 2 లక్షల రూపాయలు రుణం అందజేస్తుందన్నారు. అందరూ సక్రమంగా సద్వినియోగం చేసుకోవాలని కోరారు. డిఆర్డిఎ పిడి విద్యాసాగర్ మాట్లాడుతూ విశ్వకర్మ పథకానికి సంబంధించి ప్రస్తుతం ఆన్ లైన్ లో ధరఖాస్తు చేసుకున్న వారే కాకుండా అర్హులైన వారికి అందరికి తెలియజేయాలని చెప్పారు. ప్రధానమంత్రి విశ్వకర్మ పథకానికి దరఖాస్తు చేసుకుని ప్రతీ ఒక్కరు పారిశ్రామికవేత్తలు కావాలని పిలుపునిచ్చారు. అర్హత కలిగిన వారికి భారత ప్రభుత్వం మొదటి విడతగా 5 శాతం వడ్డీతో లక్ష రూపాయలు బ్యాంక్ ద్వారా రుణాన్ని అందజేస్తుందని తెలిపారు. తీసుకున్న రుణాన్ని 18 వాయిదాలలో తిరిగి బ్యాంక్ లకు చెల్లించాలని, రెండవ విడతగా 2 లక్షల రుణాన్ని అందిస్తుందని వివరించారు. డ్వామా పిడి చిట్టిరాజు మాట్లాడుతూ విశ్వకర్మ పథకంలో అర్హులైన వారు ఈ పథకాన్ని సద్వినియోగం చేసుకొని, బ్యాంకు వడ్డీ 5 శాతం తో రుణం ఇస్తుందని చెప్పారు. పారిశ్రామికవేత్తలుగా ఎదగడానికి భారత ప్రభుత్వం ఆర్థిక సాయం అందిస్తుందని తెలిపారు. జిల్లా పరిశ్రమల అధికారి ఉమామహేశ్వరరావు మాట్లాడుతూ విశ్వకర్మ పథకంలో 18 సంవత్సరాలు నిండిన వారు ఈ పథకానికి అర్హులని, ఆన్ లైన్ లో విశ్వకర్మ పథకానికి దరఖాస్తు చేసుకోవాలని కోరారు. ఇప్పటికే చాలా వరకు ఆన్ లైన్ లో ధరఖాస్తులు పెట్టుకున్నట్లు వివరించారు. 2 లక్షల రూపాయలు వరకు రుణాలు ప్రభుత్వం అందిస్తుందని చెప్పారు. ప్రధానమంత్రి విశ్వకర్మ పథకానికి ఎంపికైన వారికి 5 నుండి 7రోజులు శిక్షణా తరగతులు ఉంటాయని పేర్కొన్నారు. ఈ సమావేశంలో బిసి సంక్షేమ అధికారి అనూరాధ, డిపిఓ రవి కుమార్, బిసి కార్పొరేషన్ ఇడి గడ్డెమ్మ, ఎంఎస్ఎంఈ - డెవలప్‌మెంట్ అండ్ ఫెసిలిటేషన్ ఎడి డివిఎస్ఆర్ మూర్తి, ఎపిడిఈఈఎ రాష్ట్ర ఎన్ జి ఓ అధ్యక్షుడు పినమాల నాగ కుమార్, పరిశ్రమల శాఖ ఎడి రఘునాథ్, డిపిఆర్ఓ బాలమాన్ సింగ్, తదితరులు పాల్గొన్నారు.

పేదలకు మెరుగైన వైద్యం అందించడమే వైసీపీ ప్రభుత్వ లక్ష్యం : మంత్రి డా.సీదిరి

విశాలాంధ్ర-పలాస : ప్రతి పేదలకు మెరుగైన వైద్యం అందించడమే వైసీపీ ప్రభుత్వ లక్ష్యమని, ప్రజారోగ్యానికి పెద్దపీట వేస్తూ రాష్ట్ర ప్రభుత్వం పని చేస్తుందని రాష్ట్ర మత్స్య, పశుసంవర్ధక శాఖా మంత్రి డాక్టర్ సీదిరి అప్పలరాజు అన్నారు. మంగళవారం పలాస ప్రభుత్వాసుపత్రిలో నూతనంగా నిర్మించిన అదనపు భవనాలు రాష్ట్ర మంత్రి డాక్టర్ సీదిరి అప్పలరాజు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పేద ప్రజలకు మెరుగైన వైద్యం అందించేలా చూడటమే ప్రభుత్వ లక్ష్యంగా పనిచేస్తున్నామన్నారు. పలాస ప్రభుత్వాసుపత్రి 50 పడకల ఆసుపత్రిగా ఉంటే దానిని ఆధునీకరించేందుకు నాడు నేడు నిధుల ద్వారా 5.30 కోట్ల రూపాయలతో నూతనంగా అదనపు రెండు భవనాలు నిర్మించామన్నారు. అలాగే హరిపురం ప్రభుత్వాసుపత్రిని 2.50 కోట్ల రూపాయలతో ఆధునీకరణ పనులు చేపట్టడం జరిగిందన్నారు. గతంలో చాలీచాలని గదుల్లో ఇబ్బందులు పడ్డారని, ఇప్పుడు అన్ని సౌకర్యాలతో విశాలవంతమైన గదులు కల్పించామని తెలిపారు. రోగులకు మెరుగైన వైద్యం సిబ్బంది అందించాలని సూచించారు. పలాసలో మూడు అర్బన్ హెల్త్ సెంటర్లను నిర్మాణం చేపట్టామని, వాటిని తొందరలోనే ప్రారంభిస్తామన్నారు. వెంకటాపురం, రెంటికోట, అక్కుపల్లి పి. హెచ్.సిలను కూడా ఆధునీకరించి ఆధునాతన యంత్రాలను వైద్య సేవలు నిమిత్తం అందుబాటులోనికి తీసుకు రావడం జరిగిందన్నారు. గతంలో 60 ఏళ్ల పాలన ఒక ఎత్తు అయితే జగన్ అధికారం చేపట్టిన తరువాత ఐదేళ్ల పాలన ఒక ఎత్తుగా గమనించాల్సి ఉందన్నారు. ఒక వైద్యునిగా తనకు ఉన్న అనుభవంతో వైద్యశాఖపై ప్రత్యేక దృష్టిసారించి, ప్రజలకు మంచి వైద్యసేవలు అందించాలని, ఎంతో వ్యయంతో ఆసుపత్రులను ఆధునీ కరించడం జరిగిందని, వైద్య సిబ్బంది అందుకు తగిన విధంగా ప్రజలకు ఆసుపత్రుల్లో మెరుగైన వైద్యం అందించేందుకు చిత్తశుద్ధితో పని చేసి మన ప్రభుత్వానికి ఈ ఆసుపత్రులకు మంచి పేరు తీసుకురావాలని కోరారు.

ప్రాధాన్యత లేదంటూ.. మున్సిపల్ చైర్మన్ ఆగ్రహం : పలాస ప్రభుత్వాసుపత్రిలో చేపట్టిన అభివృద్ధి పనుల ప్రారంభోత్సవంలో శిలాఫలకంలో కాని ఆహ్వాన పత్రికలో కాని తన పేరుకు ప్రాధాన్యత ఇవ్వకుండా కనీసం గౌరవ లేకుండా ఎక్కడో చిన్న పేరు వేసి తనను అవమానించారని పలాస కాశీబుగ్గ మున్సిపల్ చైర్మన్ బల్ల గిరిబాబు ఆవేదన వ్యక్తం చేశారు. అభివృద్ధి పనుల్లో ఒక భవనానికి ప్రారంభించేందుకు రమ్మని మంత్రి పిలిచినప్పటికీ తనకు ఆసుపత్రి వర్గాలు ఎంతగానో అవమానించాయని, తాను ఏభవనాన్ని ప్రారంభించలేనని, తనకు ప్రథమపౌరునిగా కనీస మర్యాద పాటించలేదని, ఆసుపత్రి అభివృద్ధి కమిటీ సభ్యుడుగా తాను ఉన్నప్పటికీ ఒక్క సమావేశానికి కూడా తనకు ఆహ్వానించలేదని, ఇదేనా చైర్మన్‌గా ఆసుపత్రి వర్గాలు తనకు ఇచ్చిన మర్యాద అంటూ అక్కడ నుంచి వెనుదిరిగారు. సభకు కూడా రాకుండా ఇంటికి వెళ్లిపోయారు. కార్యక్రమంలో పలాస కాశీబుగ్గ మున్సిపాలిటీ వైస్ చైర్మన్లు మీసాల సురేష్‌బాబు, బొర బుజ్జి, ఈ.ఈ. సత్య ప్రభాకర్, వైద్యులు సునీల్, వీరాస్వామి, పాపి నాయుడు, అరుణకుమారి, వైసీపీ నాయకులు దబ్బీరు భవానీ, పాలిన శ్రీను, ఉంగ సాయి, పి.వి.సతీష్, గూప మన్మథ, కౌన్సిలర్లు, వైసీపీ నాయకులు పాల్గొన్నారు.

ఘనంగా ఆలయ వార్షికోత్సవం

విశాలాంధ్ర-సోంపేట : పట్టణంలోని రేకుల కాలనీ సమీపంలోగల హనుమాన్ ఆలయ వార్షికోత్సవం మంగళవారం ఘనంగా నిర్వహించారు. ప్రత్యేకపూజా కార్య క్రమాలు నిర్వహించి భక్తులు పెద్దసంఖ్యలో పలు వీధుల్లో హరేరామ నామస్మరణతో తిరువీధులు నిర్వహించారు. ఘనంగా భజన కార్యక్రమాలు నిర్వహించారు. భక్తులకు అన్నదానం నిర్వహించారు.

వైసీపీ ప్రభుత్వంతో రాష్ట్రాభివృద్ధి

విశాలాంధ్ర-మందస : ముఖ్యమంత్రి వై.ఎస్.జగన్మోహనరెడ్డి ఆధ్వర్యంలో వైసీపీ ప్రభుత్వంతో రాష్ట్రాభివృద్ధి చెందుతుందని ఎంపిపి డొక్కరి దానయ్య అన్నారు. మంగళవారం హంసరాలి పంచాయతీలో రోడ్డు నిర్మాణానికి భూమిపూజ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర మత్స్య, పశుసంవర్ధక శాఖా మంత్రి డాక్టర్ సీదిరి అప్పలరాజు ఆదేశాల మేరకు రోడ్డు నిర్మాణం పనులు ప్రారంభించామన్నారు. కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు అగ్గున్న సూర్యారావు, ఉప సర్పంచ్ సుందరరావు, వైసీపీ నాయకులు బిట్టుబాబు, గౌడ మోహన్, గౌడ కుమార్‌చంద్రలు పాల్గొన్నారు.

ఆసరాతో మహిళలకు అండగా జగనన్న

విశాలాంధ్ర-సోంపేట : రాష్ట్రంలో డ్వాక్రా మహిళలకు ఆసరా పథకం ద్వారా ముఖ్యమంత్రి అండగా నిలుస్తున్నారని జెడ్పీ చైర్‌పర్సన్ పిరియా విజయ, ఎంపీపీ డాక్టర్ నిమ్మన దాసు పేర్కొన్నారు. వెలుగు ఆధ్వర్యంలో సోంపేట పట్టణంలో మండల డ్వాక్రా మహిళలకు ఆసరా అవగాహన సదస్సును మంగళవారం నిర్వహించారు.

మండలానికి నాలుగో విడత డ్వాక్రా రుణమాఫీ కింద 11కోట్ల 28లక్షల 49వేల రూపాయలు ముఖ్యమంత్రి జగన్ డ్వాక్రా గ్రూప్ మహిళల ఖాతాల్లో వేసారని తెలిపారు. మొత్తం 1587 డ్వాక్రా సంఘాలకు 17531 సభ్యులకు ఈ మొత్తం అందనుందని పేర్కొన్నారు. రాష్ట్రంలో అన్ని వర్గాల సంక్షేమానికి రాష్ట్ర ప్రభుత్వం పెద్దఎత్తున కృషి చేస్తుందని పేర్కొన్నారు. మహిళా సంక్షేమం పట్ల ప్రత్యేక శ్రద్ధతో ముఖ్యమంత్రి జగన్ అనేక కార్యక్రమాలు అమలు చేస్తున్నారని అన్నారు. వైకాపా ప్రభుత్వం సంక్షేమానికి చిరునామాగా మారిందని అన్నారు. రాష్ట్రంలో ప్రతి కుటుంబం సంక్షేమ పథకాల ద్వారా గతంలో ఎన్నడూ లేని విధంగా ప్రయోజనం పొందుతుందని పేర్కొన్నారు. అటువంటి ప్రభుత్వం మళ్లీ రావాలని ప్రజల అదరాభిమానాలు, ఆశీస్సులు ఎల్లప్పుడు ఉండాలని కోరారు. రానున్న ఎన్నికల్లో వైకాపా అభ్యర్థిని గెలిపించాలని జగన్‌ను మళ్లీ ముఖ్యమంత్రిని చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ నగిరి ప్రభావతమ్మ, ఎపిఎం బి.వి.రమణమ్మ, రెడ్డిక కార్పొరేషన్ చైర్మన్ దుక్క లోకేశ్వరరెడ్డి, వైకాపా నాయకులు పొడుగు కామేష్, గిరి, శిలగాన భాస్కరరావు, మల్లా వెంకటరావు, రౌతు విశ్వనాథం, బెనర్జీ, తోట ఢిల్లీరావు, తదితరులు పాల్గొన్నారు.

నిరుపేద కుటుంబానికి నిత్యవసర సరుకులు పంపిణీ

- ఉద్దానం యూత్ క్లబ్ ఆధ్వర్యంలో పంపిణీ

విశాలాంధ్ర-కవిటి : మండలంలోని బొరివంక గ్రామ పంచాయతీ పరిధిలో గల బోగిడియపుట్టుగ గ్రామానికి చెందిన నిరుపేద మహిళ బోగిడియ నీలమ్మ కుటుంబానికి ఉద్దానం యూత్ క్లబ్ ఆధ్వర్యంలో మంగళవారం నిత్యవసర సరుకులు పంపిణీ కార్యక్రమాన్ని చేపట్టారు. ఆసిరిపోలమ్మ అమృత కలశం కార్యక్రమంలో భాగంగా నిరుపేద మహిళ కుటుంబానికి సరుకులు పంపిణీ చేసినట్లు క్లబ్ అధ్యక్షులు దీనబంధు తెలిపారు. క్లబ్ కు చెందిన ప్రముఖ శిల్పి బైరి తిరుపతి ఆర్థిక సహాయంతో ఏర్పాటు చేసిన నిత్యవసర సరుకులను స్థానిక ఎంపీటీసీ సభ్యులు దుద్ది సతీష్ కుమార్,క్లబ్ గౌరవ సభ్యులు విజయ గోపాల్ ఆధ్వర్యంలో పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో క్లబ్ ఉపాధ్యక్షులు కాళిదాస్, స్థానిక పాఠశాల హెచ్ఎం వంశీకృష్ణ, గ్రామ పెద్దలు బాసుదేవ్, ధర్మారావు, దోన్ను, వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

ఇచ్చిన హామీ నిలబెట్టేది జగన్ మాత్రమే

- అబద్దాలకోరు చంద్రబాబు
- మంత్రి అప్పలరాజు



విశాలాంధ్ర-వజ్రపుకొత్తూరు : ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి పాలనలో మహిళలు మహారాణులు అని రాష్ట్ర మంత్రి డాక్టర్ సీదిరి అప్పలరాజు అన్నారు. మంగళవారం వజ్రపుకొత్తూరులో వైఎస్ఆర్ ఆసరా సంబరాలు మండల వైసీపీ అధ్యక్షుడు పి. గురయ్యనాయుడు ఆధ్వర్యంలో జరిగాయి. ఈ సందర్భంగా మంత్రి అప్పలరాజు మాట్లాడుతూ జగనన్న తన సుదీర్ఘ పాదయాత్రలో ఇచ్చిన హామీ నిలబెట్టుకున్నారు అన్నారు. డ్వాక్రా మహిళలు ఖాతాలో 4వ విడత వైఎస్ఆర్ ఆసరా డబ్బులు జమ చేస్తున్నారు అన్నారు. జగన్ మాట మీద నిలబడిన వ్యక్తి అన్నారు. మాట ఇచ్చారు అంటే చేస్తారు అంతే అనే నమ్మకం ప్రజలకు కలిగింది అన్నారు. ప్రజలకు ఇచ్చిన మాట నిలబెట్టుకోని మోసగాడు చంద్రబాబు అని ఆరోపించారు. శ్రీకాకుళం ఎంపీ గా రామ్మోహన్ నాయుడు కి అవకాశం ఇస్తే రైల్వేస్టేషన్‌లో స్టీలు బెంచీలు మాత్రమే ఏర్పాటు చేసి బెంచీలు నాయుడు గా పేరు తెచ్చుకున్నారు అని ఎద్దేవా చేసారు. ప్రజలకు ప్రభుత్వం అందించే పథకాలు కొనసాగాలంటే మళ్లీ జగనన్న పాలన కావాలని అన్నారు. వచ్చే సార్వత్రిక ఎన్నికలకు అంతా సిద్ధం కావాలని పిలుపు నిచ్చారు. కళింగ కార్పొరేషన్ రాష్ట్ర చైర్మన్, ఎంపీ అభ్యర్థి పేరాడ తిలక్ మాట్లాడుతూ జగనన్న మళ్లీ ముఖ్యమంత్రి, స్థానిక మంత్రి డాక్టర్ అప్పలరాజు గెలుపును ఎవరూ ఆపలేరు అన్నారు. టీడీపీ అభ్యర్థి శిరీష తాను స్వాతంత్ర్య సమరయోధులు కుటుంబం నుండి వచ్చానని చెబుతూ, మంత్రి అప్పలరాజు ను పశువుల మంత్రి అని సంభోదించడం దివాళాకోరు రాజకీయాలకు అద్దం పడుతుందని విమర్శించారు. డాక్టర్ అప్పలరాజు ఎమ్మెల్యే అయిన తరువాతే ఇక్కడ అభివృద్ధి జరిగింది అన్నారు. గౌతు కుటుంబం 60 ఏళ్ల పాలనలో ఎక్కడైనా అభివృద్ధి జరిగిందా అని దుయ్యబట్టారు. వచ్చే ఎన్నికల్లో తప్పు చేస్తే ప్రజలకే నష్టం అన్నారు. ఈ విషయాన్ని గుర్తించి వైసీపీ ని గెలిపించి మళ్లీ జగనన్న ను ముఖ్యమంత్రి చేయాల్సిన బాధ్యత ప్రజలదే అన్నారు. ఈ కార్యక్రమంలో జడ్ పి వైస్ చైర్ పర్సన్ పాలిన శ్రావణి, ఎంపీపీ ఉప్పరపల్లి నీలవేణి, వైసీపీ జిల్లా ఉపాధ్యక్షుడు పాలిన శ్రీనివాస్, వైసీపీ జిల్లా సాంస్కృతిక విభాగం అధ్యక్షుడు ఉప్పరపల్లి ఉదయ్ కుమార్, పిఎసిఎస్ చైర్మన్ దువ్వాడ మధుకేశవరావు, వైస్ ఎంపీపీ లు వంక రాజు, తమ్మినాన శాంతారావు, ఎంపీటీసీ ప్రతినిధి బమ్మిడి మోహనరావు, మాజీ ఎంపీటీసీ ఇరోతు హేమంతరాజు, సర్పంచ్ లు నర్తు లక్ష్మినారాయణ, గూడ ఈశ్వరరావు, అట్టాడ గోపి, మామిడి భాస్కరరావు, జోగ అప్పారావు, వడ్డి కరుణాకర్, కొల్లి భాస్కరరావు, మద్దిల హరినారాయణ, విశ్వనాధం, ఎపిఎం కోదూరు జాంబవతి, మహిళ సమాఖ్య అధ్యక్షురాలు జల్లు ఉషారాణి తదితరులు పాల్గొన్నారు.

బీసీలుగా గుర్తించి తెలగ కులానికి న్యాయం చేయండి

విశాలాంధ్ర-సోంపేట : ఉత్తరాంధ్రలో తీవ్ర వెనుకబాటుకు గురైన తెలగ కులాన్ని వెనుకబడిన జాబితాలో చేర్చి న్యాయం చేయాలని ఆ సామాజికవర్గ రాష్ట్ర నేత పి.వి.రామారావు డిమాండ్ చేశారు. తెలగ కులస్తులను బిసి జాబితాలో చేర్చాలన్న ప్రధాన డిమాండ్‌తో ఉత్తరాంధ్రలో చేపడుతున్న పాదయాత్రలో భాగంగా సోంపేట నుంచి హరిపురం వరకు మంగళవారం సాగిన పాదయాత్రలో సోంపేటకు చెందిన అనేక మంది తెలగ సామాజిక వర్గీయులు పాల్గొని సంఘీభావం తెలిపారు. తెలగ సామాజికవర్గాన్ని ఇంతవరకు ప్రభుత్వాలు, పాలకులు, బిసి కమిషన్‌లు నిర్లక్ష్యం చేయడం పట్ల ఆవేదన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో సోంపేటకు చెందిన తెలగ సామాజిక వర్గ ప్రతినిధులు ఇందుగు లక్ష్మీనారాయణ, పోకల వెంకటరావు, బల్ల వల్లభరావు, వారణాశి చంద్రరావు తదితరులు పాల్గొన్నారు.

మోటార్ యూనియన్ భవనానికి శంకుస్థాపన

విశాలాంధ్ర-సోంపేట : సోంపేట పట్టణంలో శ్రీవిజయదుర్గా మోటార్ యూనియన్ సంక్షేమ భవనానికి జెడ్పీ చైర్‌పర్సన్ పిరియా విజయ మంగళవారం శంకుస్థాపన చేశారు. విజయదుర్గా ఆలయ సమీపంలో 3 సెంట్లు స్థలాన్ని ఇందుకోసం కేటాయించారు. ఎంపీపీ డాక్టర్ నిమ్మన దాసు, సర్పంచ్ నగిరి ప్రభావతి, పొడుగు కామేష్ తదితరులతో కలిసి ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. జిల్లా పరిషత్ నిధుల నుంచి 5లక్షలు, గ్రామపంచాయతీ మండల పరిషత్ నిధుల నుంచి 3లక్షల రూపాయలు ఇందుకు కేటాయిస్తున్నట్లు పేర్కొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ బలహీనవర్గాల సంక్షేమానికి రాష్ట్ర ప్రభుత్వం ఎంతో కృతనిశ్చయంతో ఉందని అన్నారు. సోంపేట పట్టణంలో అణగారిన గుడియా, పొందర, తెలుకల సామాజికవర్గాల సంక్షేమ భవనాలకు శంకుస్థాపనలు చేయడం కూడా ఎంతో ఆనందంగా ఉందని అన్నారు. అంతకు ముందు గ్రామ పంచాయతీ కార్యాలయం నుంచి బజారువీధి, మెయిన్‌రోడ్డు మీదుగా ఆటోయూనియన్ సభ్యులంతా కలిసి ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వైస్ ఎంపీపీ గుర్రాల శ్రీను, పిఎసిఎస్ అధ్యక్షుడు రౌతు విశ్వనాథం, శిలగాన భాస్కరరావు, బుద్దాన శ్రీకృష్ణ, బైపల్లి రామారావు తదితరులు పాల్గొన్నారు.

నడకతోనే ఆరోగ్య సమాజం సాధ్యం

జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారిని బొడ్డేపల్లి మీనాక్షి

విశాలాంధ్ర-శ్రీకాకుళం స్పోర్ట్స్/క్రైం : రెండు దశాబ్దాలుగా దినదినాభివృద్ధి చెంది నగరంలోని ఒక ప్రత్యేక వాకర్స్ క్లబ్ గా ఆదిత్య వాకర్స్ క్లబ్ పేరుపొందిందని జిల్లా వైద్య శాఖ అధికారిని బొడ్డేపల్లి మీనాక్షి అన్నారు. నగరంలోని కలెక్టర్ ఆఫీస్ రోడ్డులో ఉన్న పెద్దమ్మ తల్లి ఆలయంలో మంగళవారం ఆదిత్య వాకర్స్ క్లబ్ 21వ వార్షికోత్సవం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పాల్గొన్న బొడ్డేపల్లి మీనాక్షి మాట్లాడుతూ ఉరుకులు పరుగుల జీవితంలో వ్యాయామానికి సమయం కేటాయించడానికి ప్రజలకు తగినంత సమయం లేదని, అలాంటి వారికి నడక ఎంతో మంచిదన్నారు. రోజూ ఉదయం, సాయంత్రం 30 నిమిషాలు నడవడం వల్ల శరీరంలోని అనేక రకాల సమస్యల నుంచి బయటపడవచ్చని పేర్కొన్నారు. అలాగే సమాజ హిత కార్యక్రమాలు నిర్వహించడంలో ఆదిత్య వర్క్స్ క్లబ్ పాత్ర అమోఘమైనది అని తెలిపారు. ఆదిత్య వాకర్స్ క్లబ్ వ్యవస్థాపక అధ్యక్షులు పోలుమహంతి ఉమామహేశ్వరరావు మాట్లాడుతూ 2004లో స్థాపించిన తమ క్లబ్ ఆర్ అండ్ బి వేదికగా నిత్యం వందలాదిమంది చేరడం ఆనందంగా ఉందన్నారు. ఈకార్యక్రమంలో గవర్నర్ జామి నారాయణస్వామి, అధ్యక్షులు బురిడి గౌరీ శంకర్, జిఆర్‌జి నాయుడు, ప్రభాకర్ పట్నాయక్, పోలు మహంతి సాయి సుజాత వాకర్స్ ఇంటర్నేషనల్ ప్రతినిధులు పి జి గుప్తా, కొంక్యాన మురళీ, శాసపు జోగి నాయుడు, బి వి రవిశంకర్, బి.దేవీప్రసాద్ సుగంధం సంజీవరావు తదితరులు పాల్గొన్నారు.

ప్రణాళికాబద్ధంగా ముందుకు సాగాలి



విశాలాంధ్ర-వజ్రపుకొత్తూరు : పదవ తరగతి విద్యార్థులు ప్రణాళికా బద్ధంగా ముందుకు సాగాలని టెక్కలి ఉప విద్యా శాఖాధికారి పగడాలమ్మ అన్నారు.మంగళవారం పెద్ద మూరహరిపురం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ను ఆమె సందర్శించారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ విద్యార్థులు ఇష్టబడి చదవాలని కోరారు.ప్రతీ రోజు నిర్వహించే ఆన్లైన్ టెస్ట్ లు విద్యార్థులు వ్రాయాలని అన్నారు.విద్యార్థులతో మాట్లాడి వారి ప్రజ్ఞను పరిశీలించారు. ఉపాధ్యాయులు నిత్య పర్యవేక్షణలో విద్యార్థుల ను పబ్లిక్ పరీక్షలకు సమాయత్తం చేయాలని కోరారు. అనంతరం నాడు-నేడు పనులు పరిశీలించారు. ఆమెతో పాటు మండల విద్యా శాఖాధికారి దశరథ, ప్రధానోపాధ్యాయులు శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

ఆయనే మా అందరికీ స్ఫూర్తి

విశాలాంధ్ర-కోటబొమ్మాళి: కోటబొమ్మాళిలో ఎంపీడీవోగా పనిచేసి నేడు ఎన్నికల నేపథ్యంలో విజయనగరం జిల్లాకు బదిలీ అవుతున్న కుప్పిలి ఫణీంద్రకుమారే మాఅందరి స్ఫూర్తియని మండలంలోగల అన్ని శాఖల సిబ్బంది అన్నారు. మంగళవారం సాయంత్రం మండల పరిషత్ కార్యాలయం అవరణలో వీడ్కోలు కార్యక్రమం నిర్వహించారు. ఈసందర్భంగా అన్ని శాఖల అధికారులు, ప్రజాప్రతినిధులు మాట్లాడుతూ మండలంలో రాజకీయాలకు అతీతంగా అభివృద్ధి, సంక్షేమం ఒకే తాటిపై నడిపించిన అధికారి ఫణీంద్రకుమార్‌యని, అటువంటి అధికారి ఈ మండలానికి మళ్ళీమళ్ళీ వస్తే అన్ని వర్గాల వారికి సమ న్యాయం జరుగుతుందని వక్తలు వెలిబుచ్చారు. ఫణీంద్రకుమార్ ఎక్కడ ఉన్నా ప్రజాసంక్షేమమే ధ్యేయంగా పని చేస్తారని, ఇదే విధంగా మళ్ళీ మళ్ళీ వచ్చే అధికారులు సైతం మండల అభివృద్ధికి కృషి చేయాలని సర్వాత్రా అకాక్షించారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ రోణంకి ఉమామల్లేశ్వరరావు, ఎంఈవోలు ఎస్. అప్పలరాజు, ఎల్.వి. ప్రతాప్, గృహనిర్మాణశాఖ ఏఈ రెడ్డి పాపినాయుడు, హేమసుందరరాజు, అన్నెపు రామారావు, పేరాడ వెంకటరావు, కవిటి రామరాజు, బమ్మిడి గణపతిరావు, సచివాలయ కార్యదర్శిలు చైతన్య, నరేష్, పినకాన నిర్మల, తదితరులు పాల్గొన్నారు.

ఐతమ్‌లో అమర వీరుల దినోత్సవం

విశాలాంధ్ర-టెక్కలి: టెక్కలి ఆదిత్య ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ అండ్ మేనేజ్మెంట్ ఇంజినీరింగ్ కళాశాల ఎన్ఎస్ఎస్ విభాగం ఆధ్వర్యంలో మంగళవారం అమరవీరుల దినోత్సవం భక్తి శ్రద్ధలతో ఘనంగా జరిపారు. ఈ సందర్భంగా కళాశాల డైరెక్టర్ ప్రొఫెసర్ వి.వి. నాగేశ్వరరావు జాతిపిత మహాత్మాగాంధీ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం విద్యార్థులనుద్దేశించి ఆయన మాట్లాడుతూ భారత మాత దాస్య శృంఖలాల విముక్తికోసం స్వాతంత్ర్య సంగ్రామంలో ఎందరో తమ ప్రాణాలను త్యాగం చేశారన్నారు. ఆ త్యాగ మూర్తుల జ్ఞాపకార్థం బాపూజీ వర్ధంతైన జనవరి 30 న అమరవీరుల దినోత్సవంగా దేశం యావత్తు జరుపుకుంటుందని వివరించారు. మహాత్ముల ప్రాణత్యాగాలను యువత నిరంతరం స్మరించుకోవాలని డైరెక్టర్ ప్రొఫెసర్ వి.వి. నాగేశ్వ రరావు కోరారు. ఈ కార్యక్రమములో ప్రిన్సిపాల్ డాక్టర్ ఎ.ఎస్. శ్రీనివాసరావు, అసోసియేట్ డీన్ డాక్టర్ ఎం.జయమన్మధరావు, డిప్లొమో డిప్యూటీ డైరెక్టర్ బి.ఎస్. శ్రీనివాసరావు, ఎన్ ఎస్ ఎస్ పిఒ డాక్టర్ బి.బలరాం అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొని ప్రతిజ్ఞ చేశారు.

బిజెపి లోక్‌సభ కన్వీనర్‌కి శుభాకాంక్షలు తెలియజేసిన ఎన్ఈఆర్

విశాలాంధ్ర-రణస్థలం: విజయనగరం లోక్ సభ కన్వీనర్ గా ఇటీవల నియమితులైన సంబర లక్ష్మీ నరసింహం మంగళవారం జిల్లా అధ్యక్షులు నడుకుదిటి ఈశ్వరరావు (ఎన్ఈఆర్)ని ఎచ్చెర్ల బిజెపి క్యాంప్ కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఆయనను అభినందనలు తెలియజేస్తూ సన్మానించిన జిల్లా బిజెపి అధ్యక్షులు నడుకుదిటి ఈశ్వరరావు (ఎన్ఈఆర్). ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి బొబ్బిలి శ్రీను, జిల్లా కార్యదర్శి మన్నె సురేష్ కుమార్, ఎస్సీ మోర్చా అధ్యక్షులు టోంపల అప్పలరాజు, టీచర్స్ సెల్ కన్వీనర్ మన్నె కృష్ణానందం, జిల్లా కిసాన్ మోర్చా ఉపాధ్యక్షులు గురాల రఘునాధ్, జిల్లా కార్యవర్గ సభ్యులు గోవిందాస్ త్రినాధరావు, మండల ఉపాధ్యక్షులు వెలిచేటి చిన మౌళి, మండల సెక్రటరీ వాళ్ళే రమణ, మండల కార్యవర్గ సభ్యులు చినబాబు కోటేశ్వరరావు, గోపి తదితరులు పాల్గొన్నారు.

యువత గాంధీమార్గంలో సాగాలి

విశాలాంధ్ర-శ్రీకాకుళం టౌన్: యువత మహాత్మాగాంధీ ఆశయ సాధనకు, ఆలోచన లకు అనుగుణంగా యువత ముందుకు సాగాలని ఏఎస్ పిటిపి విఠలేశ్వర రావు పిలుపునిచ్చారు. నగరంలోని శాంతినగర్ కాలనీలోని గాంధీ మందిరం మూడో వార్షికోత్సవ కార్యక్రమంలో మంగళవారం పాల్గొన్నారు. గాంధీ విగ్రహానికి పూలమాలవేసి నివాళు లర్పించారు. ఈ సందర్భంగా విఠలేశ్వర్ మాట్లాడుతూ జాతిపిత మహాత్మాగాంధీ అహింసా, సత్యాగ్రహాలే ఆయుధాలుగా స్వేచ్ఛా, స్వాతంత్ర్యాలు అందించిన మహనీయుడు గాంధీజీ అని కొనియాడారు. గాంధీజీ అడుగుజాడల్లో నడవడమే ఆయనకు మనమిచ్చే ఘనమైన నివాళి అన్నారు. ఇప్పుడున్న వారితో పాటు, రాబోయే తరాల వారు కూడా గాంధీ తత్వాన్ని అర్థం చేసుకుని, గాంధీ మార్గాన్ని ఆచరిస్తే ప్రపంచంలో శాంతి పదరవిల్లుతుందని చెప్పారు. మహాత్మా గాంధీ కష్టాన్ని, న్యాయాన్ని, ధర్మాన్ని నమ్ముకుని దేశం కోసం పనిచేసిన మహా నాయకుడని ఆయన కొనియాడారు. భావితరాలకు గాంధీజీ మార్గం అనుసరణీయమని చెప్పారు. స్వతంత్ర సమరయోధుల సంఘసంస్కర్తల విగ్రహాలను ఒకే చోట చేర్చి మందిరం నిర్మించడం అద్భుతమని కొనియాడారు. కార్యక్రమంలో మందిర కమిటీ సభ్యులు డాక్టర్ జామి బీమశంకర్, నటుకుల మోహన్, సురంగి మోహనరావు, నిక్కు అప్పన్న, మహిబుల్లా ఖాన్, బరాటం లక్ష్మణరావు, బలివాడ మల్లేశ్వరరావు, వావిలాపల్లి జగన్నాథ నాయుడు, పందిరి అప్పారావు, కొంక్యాన మురళీధర్, కొంక్యాన వేణుగోపాల్, ప్రొఫెసర్ డి విష్ణుమూర్తి, బెజ్జిపురం ప్రసాదరావు, పొన్నాడ రవికుమార్, గుత్తు చిన్నారావు, వీ జె కే మూర్తి, గ్రీన్ సిటీ అధ్యక్షురాలు వరలక్ష్మి, ఎంఎస్ఎస్ గుప్తా, నక్క శంకర్రావు, మెట్ట అనంతం బట్లు, కే పద్మావతి తదితరులు పాల్గొన్నారు.

హిరమండలం : మంగళవారం మండల కేంద్రమైన హిరమండలం ఆర్టీసీ కంప్లెక్స్ కు ఎదురుగా ఉన్న కస్తూరిభా గాంధీ బాలికల విద్యా

లయంలో మహాత్మా గాంధీజీ వర్ధంతి కార్యక్రమం నిర్వహించి గాంధీజీ చిత్ర పటానికి పూలమాలలువేసి ఘననివాళులు విద్యార్థినిలు, ఉపాధ్యాయునిలతో కలసి నిర్వహించినట్లు ప్రిన్సిపాల్ సంపతిరావు కృష్ణవేణి తెలిపారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ కృష్ణవేణి మాట్లాడుతూ గాంధీజీ జీవితం ఎప్పటికీ ఆదర్శ నీయమేనని గాంధిజీ చూపిన శాంతి మార్గంలో ప్రతీ ఒక్కరూ నడవాలని గాంధీజీ మార్గం సత్ ప్రవర్తనమార్గమన్నారు. దక్షిణాఫ్రికా నుంచి మనదేశం వచ్చి మన ప్రజలను చైతన్య వంతులను చేసి దేశ స్వతంత్ర సంగ్రామం దిశగా అడుగులు వేయించిన గొప్ప అహింసావాది మహాత్మా గాంధీజీ అని కొనియాడారు.

కవిటి: గాంధీజీ ఆశయాలను ప్రతి ఒక్క విద్యార్థి అవలంబించాలని ప్రిన్సిపల్ పండి బిందు మాధవి విద్యార్థులకు సూచించారు. ఈ మేరకు మంగళవారం మహాత్మా గాంధీ వర్ధంతి సందర్భంగా మండల కేంద్రంలోని శ్రీ కళ్యాణి ఇంగ్లీష్ మీడియం పాఠశాల ఆవరణంలో

గాంధీజీ చిత్రపటానికి ప్రిన్సిపల్ బిందు మాధవి ఉపాధ్యాయ సిబ్బంది నివాళులర్పించారు. అనంతరం స్వతంత్ర ఉద్యమంలో గాంధీ యొక్క పాత్ర గాంధీజీ చేసిన సత్యాగ్రహాలకు గురించి ఉపాధ్యాయుడు నాగేశ్వరరావు విద్యార్థులకు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయ సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

గొర్లెపాడు... మండలంలోని గొర్లెపాడు మండల పరిషత్ ప్రాథమికోన్నత పాఠశాలలో ప్రధానోపాధ్యాయులు వి.సీతంనాయుడు అధ్యక్షతన అమరవీరుల సంస్మరణ దినోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా విద్యార్థులు, ఉపాధ్యాయులు స్వాతంత్రోద్యమంలో అమరుడైన జాతిపిత మహాత్మా గాంధీ విగ్రహానికి పూలమాలతో నివాలులు అర్పించారు. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయులు సీతం నాయుడు మాట్లాడుతూ మన భారత స్వాతంత్రోద్యమంలో అమరవీరులైన మహాత్మాగాంధీ, భగత్ సింగ్, ఝాన్సీలక్ష్మీబాయి, బాల గంగాధర్ తిలక్, సుభాష్ చంద్రబోస్, డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్, సర్దార్ వల్లభాయ్ పటేల్, జవహర్ లాల్ నెహ్రూ, అల్లూరి సీతారామరాజు వంటి స్వాతంత్రఉద్యమ సమరయోధుల యొక్క త్యాగాలను విధ్యార్థులకు తెలియజేసారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు మహేశ్వరచౌదరి, ధర్మారావు, కళ్యాణి, శ్రీనివాసరావు, విద్యార్థులు పాల్గొన్నారు.

ఆమదాలవలస: మహాత్మా గాంధీ సిద్ధాంతాలు ఆచరణీ యమని కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ఉపాధ్యక్షులు, మాజీ ఎమ్మెల్యే బొడ్డేపల్లి సత్యవతి అన్నారు. మహాత్మ గాంధీ వర్ధంతి సందర్భంగా వన్ వే జంక్షన్ వద్ద గాంధీ విగ్రహానికి మంగళ వారం పూలమాలవేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ సత్యాగ్రహమే ఆయుధంగా అహింస మార్గంలో పోరాడి భారతీయులకు స్వేచ్ఛ స్వాతంత్రా లు అందించిన మహనీయుడని కొనియాడా రు. తాను నమ్మిన సిద్ధాంతాల కోసం అహింసే ఆయుధంగా పోరాటం చేసి జాతిపితగా గుర్తింపును పొందాలని తెలిపారు. రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి సనపల అన్నాజీ రావు మాట్లాడుతూ మహనీయుల ఆశయాలు అమల జరపడంలో ప్రతి ఒక్క రూ ప్రతిన పూనాలని కోరారు. దేశ స్వాతంత్రం కోసం ఎనలేని కృషిచేసి సత్యం అహింస శాంతి మార్గాలలో స్వాతంత్రాన్ని సాధించిన గొప్ప మహనీయులు మహాత్మా గాంధీ అని అన్నారు. మనం అనుభవిస్తున్న ఈ స్వాతం త్రం ఆనాటి మహనీయుల త్యాగఫలమని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో ఆముదాల వలస మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బొడ్డేపల్లి గోవింద గోపాల్ జిల్లా కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి లకినేని నారాయణరావు జిల్లా కాంగ్రెస్ ఆర్గనైజింగ్ సెక్రటరీ బస్వా షణ్ముఖరావు ఆముదాలవలస నియోజకవర్గ యువజన కాంగ్రెస్ అధ్యక్షులు లక్కినేని సాయిరాం

ఎస్సీ సెల్ కార్యదర్శి బొత్స రమణ కూన సుందరరావు గురుగుబెల్లి కృష్ణమూర్తి అప్పారావు తదితరులు పాల్గొన్నారు.

అరసవల్లి: జాతిపిత మహాత్మా గాంధీ వర్ధంతిని ఇందిరా విజ్ఞాన్

భవన్ లో ఘనంగా నిర్వహించారు. ముందుగా గాంధీ చిత్రపటానికి పూలమాలలు వేసి శ్రద్ధాంజలి ఘటించారు. అనంతరం టీసీసీ ప్రధాన కార్యదర్శి పైడి నాగభూషణ రావు, జిల్లా యువజన కాంగ్రెస్ అధ్యక్షులు రెల్ల సురేష్ మాట్లాడుతూ బ్రిటిష్ వారి పరిపాలన నుండి భారతదేశానికి అహింసానే ఆయుధంతో పోరాటం చేసి విముక్తి కలిగించిన గొప్ప పోరాటయోధుడు అహింసావాది జాతిపిత మహాత్మా గాంధీ అను కొనియాడారు. బీజేపీ రాజ్యాంగ విలువలను దిగజార్చి పరిపాలన సాగిస్తుంది మళ్లీ దేశంలో బిజెపి వస్తే ఈ దేశం పూర్తిగా నియంత పాలన వస్తుందని దీనిపై మా నాయకుడు రాహుల్ గాంధీ పోరాటం చేస్తున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు దేశేళ్ల గోవింద మల్లిబాబు, ఈకో రైల్వే మాజీ సలహాదారులు మంత్రి నరసింహమూర్తి, రాష్ట్ర మహిళా కాంగ్రెస్ ఉపాధ్యక్షురాలు కె.వి.ఎల్. ఎస్. ఈశ్వరి, కె.ప్రసాద్, టి. శాంతారావు, ఎస్ ధర్మారావు, జిపి నాయుడు, పి.రమేష్ కుమార్, అంబటి దాలినాయుడు పాల్గొన్నారు.

సరుబుజ్జిలి: జాతిపిత మహాత్మా గాంధీ వర్ధంతి సందర్భంగా

ప్రభుత్వ జూనియర్ కళాశాల సరుబుజ్జిలి సిబ్బంది మరియు విద్యార్థులు ఘనంగా నివాళి అర్పించారు. గాంధీ భౌతికంగా మన మధ్య లేకపోయినప్పటికీ ఆయన అనుసరించిన సిద్ధాంతాలు, సత్యశోధన, అహింస అనే మార్గాలు అనునిత్యం అందరిలోనూ చిరంజీవిగా ఉంటాయని ప్రిన్సిపాల్ రాబిల్లి భూషణ్ రావు అన్నారు. గాంధీ వాదం ప్రపంచవ్యాప్తంగా ఆమోదించబడిన ప్రత్యేక సిద్ధాంతమని ఎన్ ఎస్ ఎస్ పి ఓ రమేష్ సాహు విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడారు. అనంతరం కళాశాల ప్రాంగణంలోని గాంధీ విగ్రహానికి పూలమాలలు వేసి అంజలి ఘటించారు. ఈ కార్యక్రమంలో కళాశాల అధ్యాపకులు నాగేంద్ర, రామకృష్ణ, లైబ్రేరియన్ ఆకెళ్ళ రామారావు, శ్రీనివాసరావు, వినోద్, రాజు, విజయ, సంగీత, గౌతమి, విజయ్, తారాచంద్, సీనియర్ అసిస్టెంట్ కే కమలాకర్ రావు మరియు ఎన్ఎస్ఎస్ వలంటీర్లు పాల్గొన్నారు.

మహిళల ఆర్థిక అభివృద్ధే జగనన్న లక్ష్యం...

ఎచ్చెర్ల ఎమ్మెల్యే గొర్లె కిరణ్ కుమార్

విశాలాంధ్ర-రణస్థలం: మండలం జే.ఆర్.పురం పంచాయతీ సూర్య పబ్లిక్ స్కూల్ ప్రక్కన ఖాళీ ప్రదేశంలో ఏర్పాటుచేసిన వై.యస్.ఆర్ ఆసరా 4విడత చెక్కుల పంపిణీ కార్యక్రమంలో ఎచ్చెర్ల ఎమ్మెల్యే గొర్లె కిరణ్ కుమార్ ముఖ్యఅతిథిగా పాల్గొని నాలుగో విడత ఆసరా మంజూరు చెక్కును డ్వాక్రా మహిళలకు అందజేశారు. ముందుగా మహిళలతో కలిసి మహాత్మా గాంధీ వర్ధంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేస్తూ నివాళులర్పించారు. అనంతరం దివంగత నేత డాక్టర్ రాజశేఖర్ రెడ్డి చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. అనంతరం సీఎం వైయస్ జగన్మోహన్ రెడ్డి చిత్రపటానికి పాలభిషేకం చేశారు. ఈ సందర్భంగా ఎచ్చెర్ల ఎమ్మెల్యే మాట్లాడుతూ రణస్థలం మండలంలోని 2040స్వయం సహాయక సంఘాల్లోని 22,122 మంది మహిళలకు వైయస్ఆర్ ఆసరా ద్వారా నాలుగు విడతల్లో రూ.పద్దెనిమిది కోట్ల ఒక్క లక్ష నలభై తొమ్మిది వేల ఐదు వందల ఆరు రూపాయలు(18,01,49,506.00) చెక్కును మహిళా సంఘ సభ్యులకు ఎచ్చెర్ల ఎమ్మెల్యే గొర్లె కిరణ్‌కుమార్ చేతులమీదుగా అందజేశారు. ఎక్కడ కులం, మతం, ప్రాంతం, వర్గం, చివరకు ఏపార్టీ అని చూడకుండా.. ఓటు వేయకపోయినా పర్వాలేదు అర్హత ప్రామాణికంగా ముఖ్యమంత్రి వైయస్ జగన్ మోహన్‌రెడ్డి ప్రభుత్వం లబ్ధి చేకూరుస్తుందన్నారు. జగనన్న ప్రభుత్వం చేయూత ఆసరా లాంటి పథకాలతో వారంతా ఆర్థికంగా తమ కాళ్లపై నిలబడేలా.. సంక్షేమ పథకాలను అందిస్తుందని తెలిపారు. గతంలో చంద్రబాబు డ్వాక్రా రుణాలను మాఫీ చేస్తానని చెప్పి మాట తప్పి మహిళలను మోసం చేశారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో వైస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, గృహ సారథులు, సీసీలు, సీఎఫ్‌లు, మహిళా సంఘాల అక్క చెల్లెమ్మలు, తదితరులు పాల్గొన్నారు.

మత్స్యకార గ్రామాల అభివృద్ధికి కృషి

- సర్పంచ్ పూడి వరప్రసాదరావు

విశాలాంధ్ర-కవిటి : పంచాయతీ పరిధిలో గల మత్స్యకార గ్రామాల అభివృద్ధికి తనవంతు కృషి చేస్తున్నట్లు సర్పంచ్ పూడి వర ప్రసాదరావు తెలిపారు. ఈ మేరకు మంగళవారం జగతి పంచాయతీ పరిధిలో గల బట్టివానిపాలెం గ్రామంలో 15వ ఆర్థిక సంఘం లక్ష ఇరవై వేల రూపాయలతో సిసి రోడ్డు పనులను సర్పంచ్ పూడి వరప్రసాద్ చేతుల మీదుగా భూమి పూజ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ చీకటి భూసరాజు, సచివాలయం కన్వీనర్ బావన రవి, వార్డు సభ్యులు చీకటి వాసు, బడే అప్పన్న తదితరులు పాల్గొన్నారు.

సైకో పాలనను తరిమికొట్టాలి : ఎమ్మెల్యే అచ్చెన్నాయుడు

విశాలాంధ్ర-టెక్కలి : టెక్కలి నియోజకవర్గం రాయవలన పంచాయతీ చిన్ననారాయణపురం గ్రామంలో రాష్ట్ర తెదేపా అధ్యక్షులు, టెక్కలి శాసనసభ్యులు కింజరాపు అచ్చెన్నాయుడు మంగళవారం పర్యటించి ప్రతీ కుటుంబాన్ని కలిసి దుర్మార్గపు రాజకీయాలు చేస్తున్న ఈ సైకోని ఇంటికి పంపించడానికి తామంతా సహకరించాలని అన్నారు. రాష్ట్రంలో లిక్కర్, ఇసుక మాఫియా చేస్తూ భవన కార్మికులకు పని లేకుండా, యువతకు ఉద్యోగ, ఉపాధి అవకాశాలు లేకుండా రాష్ట్రానికి రాజధాని లేకుండా సైకో పాలనతో రాష్ట్రాన్ని అధోగతి పాలు చేసిన ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి ని అతని పరిపాలన మీద నమ్మకం లేకనే నియోజకవర్గ ఇన్చార్జిలు మార్చుతూ తుగ్లక్ పాలన చేస్తున్నారని తుగ్లక్ పాలను తరిమికొట్టి చంద్రబాబునాయుడుని ముఖ్యమంత్రి చేసి రాష్ట్రాన్ని కాపాడుకోవాల్సిన బాధ్యత మనపై ఉందని ప్రజలందరూ గ్రహించి ఈసారి చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రి చేసుకుందామనిఅన్నారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గం నాయకులు, యువకులు మరియు కార్యకర్తలు పాల్గొన్నారు.

నెహ్రూ యువ కేంద్రం అడ్వైజరి బోర్డు సభ్యులుగా బూరె నరేంద్ర చక్రవర్తి

విశాలాంధ్ర-టెక్కలి : నెహ్రూ యువ కేంద్రం సంఘం (ఎన్ వైకె ఎస్) అడ్వైజరీ బోర్డు సభ్యులుగా బీజేపీ యువజన విభాగం జిల్లా అధ్యక్షులు బూరె సరేంద్ర చక్రవర్తి ని నియమిస్తూ కేంద్ర యూత్ అఫైర్స్ అండ్ స్పోర్ట్స్ వ్యవహారాల శాఖ మంత్రివర్యులు అనురాగ్ ఠాకూర్ ఉత్తర్వులు జారీ చేశారు. నాపై నమ్మకంతో ఈ నామినేట్ పదవి ఇచ్చిన కేంద్రమంత్రి అనురాగ్ ఠాగూర్ , బిజెపి యువ మోర్చా రాష్ట్ర అధ్యక్షులు మిట్ట వంశీకృష్ణ జిల్లా, రాష్ట్ర నాయకులు అందరికి ధన్యవాదాలు తెలుపుతూ , ఈ పదవిని బాధ్యతగా స్వీకరిస్తూ, స్వామి వివేకానంద అశాయలని స్ఫూర్తిగా తీసుకుంటూ జిల్లాలో యువజన సంఘాలనీ బలోపేతం చేస్తూ, గ్రామాలలో యువతని అవగాహన కల్పించి పెద్ద సంఖ్యలో యువజన సంఘం పెంచే విధంగా ఆలోచన చేస్తూ, జిల్లాలో ఉన్నా యువత అన్ని రంగాలతో పాటు క్రీడా రంగంలో ముందుకు రాణించే విధంగా ప్రోత్సహిస్తు , అదేవిధంగా యువత దేశభక్తి ఆలోచన చేస్తూ, సామాజిక సేవా రంగాలలో యువత ముందుకు వచ్చే విధంగా సలహా సూచనలు చేస్తానని తెలియజేశారు.

'ఓట్ ఫర్ ఓపీఎస్' విజయవంతం చేయండి

విశాలాంధ్ర-జలుమూరు: 'ఓట్ ఫర్ ఓపీఎస్' నినాదంతో వచ్చే నెల 4న విశాఖ జీవీఎంసీ ఎదురుగా సాగర సంగ్రామ దీక్ష కార్యక్రమానికి ఉద్యోగులంతా తరలిరావాలని ఏపీసీపీఎస్ఈఏ జిల్లా అధ్యక్షుడు మెండ రామారావు పిలుపునిచ్చారు. జలుమూరు మండలంలోని పలు పాఠశాలల్లో కార్యక్రమానికి సంబంధించిన గోడపత్రికలను మంగళవారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ కార్యక్రమాన్ని ఉపాధ్యాయులంతా కలసి జయప్రదం చేయాలని కోరారు.

ఇసుక లారీలను అడ్డుకున్న గ్రామస్తులు

- జగనన్న లారీలను అడ్డుకోకండి ఎస్సై
- ఆందోళన చెందుతున్న స్థానికులు

విశాలాంధ్ర-అమదాలవలస: వంశధార నదీ పరివాహక ప్రాంతం చెవ్వకు లపేట గ్రామం వద్ద ఉన్న ర్యాంపు ద్వారా అక్ర మంగా ఇసుక తరలిస్తున్న లారీలను పొన్నం పేట గ్రామస్తులు అడ్డుకున్నారు. మితిమీరిన వేగంతో రేయింబవళ్లు లారీలతో ఇసుక తర లిపోతుంది. ఇటీవలె కోట్ల రూపాయల ఖర్చు తో ఆర్ అండ్ బి అధికారులు రోడ్లు వేశారు. హెవీ లోడుతో ఇష్టానుసారం లారీలు తిరగ డం వలన రోడ్లు పూర్తిగా గోతుల మైమైనా యి. దీంతో ఎక్కడికక్కడ ప్రమాదాలు జరు గుతున్నాయి. ప్రతిరోజు స్థానికులు ఏదో ఓ సమయంలో వాటిని అడ్డుకోవడం ఉన్నతా ధికారులు ఆదేశాలతో స్థానిక పోలీస్ యం త్రాంగం వారికి సర్ది చెప్పి దారి కల్పించడం జరుగుతుంది. ఇటీవల స్థానిక ఎస్సై బదిలీపై విశాఖపట్నం వెళ్లగా ఇన్చార్జిగా వచ్చిన ఎస్సై వెంకటేశ్వరరావు మంగళవారం స్థానికులకు నచ్చుజెప్పే ప్రయత్నం చేశారు. అయినప్పటికీ శశా మీరా అంటూ స్థానికులు పట్టుబట్టడం తో ర్యాంపు నిర్వాహకులను స్థానిక నాయకు లను పోలీస్ స్టేషన్కు రావాలని ఎస్సై మౌఖిక ఆదేశాలు అందించారు. ఇదిలా ఉండగా స్థాని కులు లారీలను అడ్డుకోవడంతో అటు చవ్వా కుల పేట నుంచి ఇటు పొన్నం పేట వరకు ఎక్కడ లారీలు అక్కడే నిలిచిపోయాయి. దీంతో రాకపోకలకు అనేక ఇబ్బందులు ఎదు రవు తున్నాయి. విషయం తెలుసుకున్న పోలీసులు అక్కడికి చేరుకొని జగనన్న కాల నీలకు ఇసుకను తరలిస్తున్నారని వీటిని అడ్డుకుంటే ప్రభుత్వ ధిక్కారం కింద కేసు నమోదు చేయా ల్సి ఉంటుందని గుత్తే దారులకు వత్తాసు గా పోలీసుల మాట్లాడ టంతో గ్రామస్తులు ఇసుక లారీలు నిలుపు చేయాలని ఒక్కసారిగా నినాదాలు చేశారు. గ్రామస్తుల ఆగ్రహాన్ని గ్రహించిన పోలీసులు ఇసుక గుత్తే దారుల తో మంతనాలు జరిపా రు. చర్చలు ఫలించ కపోవడంతో ఇరు వర్గా లను సాయంత్రం పోలీస్ స్టేషన్కు రావాలని ఆదేశించారు. నిత్యం వందలాది లారీలు ఇసుకతో విశాఖ పట్నం తరలిపోతుండంతో ఈ రోడ్డు పూర్తిగా పాడయింది. ఆర్ అండ్ బి ఆధ్వర్యంలో రోడ్డు పనులు చేసినప్పటికీ పనులు పూర్తికా కముందే గోతుల మయంగా మారాయి. రోడ్డు పనుల్లో నాణ్యత లోపాలు ఉన్నాయని పలు మార్లు పత్రికలు ప్రచురించి నప్పటికీ ఆర్ అండ్ బి అధికారులు కనీసం చర్యలు చేపట్టి న పాపాన పోలేదు. గ్రామాల కు వెళ్లి వచ్చే వాహనాల రాకపోకలకు ఈ లారీల వల్ల ఇబ్బంది ఎదుర వుతుంది. పలు మార్లు గ్రామస్తులు లారీలను అడ్డు కున్నప్ప టికీ పై అధికారుల ఒత్తిడితో తిరిగి విడిచి పెడుతు న్నారు. అక్రమంగా ఇసుక తరలిం పుతో ఈ పరిస్థితి ఏర్పడినప్పటికీ అధికా రులు కనీస చర్యలు చేపట్టడం లేదు. ప్రతి రోజు ఇదే పరిస్థితి ఉన్నప్పటికీ అటు

అధికారులు కానీ ఇటు ప్రజాప్రతినిధులు కానీ పట్టిం చుకున్న పాపాన పోలేదు. మంగళవారం స్థానిక గ్రామస్తులు అడ్డుకోవడం తో పోలీసు లు రంగ ప్రవేశం చేశారు. ఇరువర్గాల వారిని పోలీస్ స్టేషన్కు రావాలని తాకిదులు అంద డం తో స్థానిక యువత వెనుకడుగు వేశారు. ఉదయం 8 గంటల నుంచి సాయంత్రం 6 వరకు ఎక్కడ లారీలు అక్కడ నిలిచిపో యాయి. పోలీస్ ప్రమేయంతో సాయంత్రం 6 గంటల తరువాత ఒక్కొక్కటిగా లారీలను తరలించారు. ఈ విషయమై ఎస్ఐ వెంక టేశ్వరరావు వివరణ కోరగా విశాఖపట్నం, కొత్తవలస, పెందుర్తి ప్రాంతాల్లో జగనన్న కాల నీలు నిర్మాణం జరుగుతున్నందున అక్కడికి ఇసుక లారీలు వెళుతున్నా యని తెలిపారు. అక్రమంగా ఇసుక లారీలు తరలించడం లేద ని ప్రభుత్వం ఏర్పాటు చేసిన ఇసుక రీచ్ ద్వారా వెళ్తున్నట్లు సెలవిచ్చారు. గ్రామస్తు లను, యువతను ప్రభుత్వ విధానాలను అడ్డుకో రాదని వివరించా నని ఎస్సై నష్టం చేశారు.

విద్యార్థులకు నగదు ప్రోత్సాహకాలు అందజేత

విశాలాంధ్ర-కవిటి : మండల కేంద్రమైన కవిటి ప్రభుత్వ జూనియర్ కళాశాలలో విశ్రాంత బొటని అధ్యాపకులు ప్రగడ వెంకటరమణ తన తల్లి ప్రగడ బుచ్చమ్మ జ్ఞాపకార్థం విద్యార్థులకు నగదు ప్రోత్సాహకాలను అందజేశారు. ఈ సందర్భంగా కళాశాల టాపర్‌కు 3వేలు, ప్రథమ సంవత్సరంలో గ్రూప్ టాపర్‌కు వెయ్యి రూపాయలు, ద్వితీయ సంవత్సరంలో గ్రూపు టాపర్ కు 2వేలు రూపాయలతో పాటు ప్రథమ, ద్వితీయ సంవత్సరం విద్యార్థులకు 5వేలు రూపాయలు విలువ చేసే బోటనీ స్టడీ మెటీరియల్ ను విశ్రాంత బొటని అధ్యాపకులు ప్రగడ వెంకటరమణ చేతుల మీదుగా విద్యార్థులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్ పేడాడ రాజేశ్వర రావు, ఉషోదయ యువజన సంఘం అధ్యక్షులు పాండవ చంద్రశేఖర్, మాజీ

జడ్పిటిసి సభ్యులు బెందాళం రమేష్, మాజీ సర్పంచ్ ఆరంగి మధు, అధ్యాపకు సిబ్బంది పాల్గొన్నారు.

ఉత్తమ వ్యాయామ ఉపాధ్యాయునికి సత్కారం

విశాలాంధ్ర-కవిటి: సర్వ శిక్ష అభియాన్ పరిధిలో మండల కేంద్రంలోని స్థానిక ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో హెల్త్ అండ్ ఫిజికల్ ఎడ్యుకేషన్ ఉపాధ్యాయులుగా విధులు చేపడుతున్న దీనరావు ఉత్తమ వ్యాయామ ఉపాధ్యాయునిగా ఇటీవల ఎస్ఎస్పివో చేతులమీదుగా అవార్డు అందుకున్నందుకు దీనరావు కు హెచ్ఎం మల్లేశ్వర రావు ఆధ్వర్యంలో కవిటి ప్రభుత్వ పాఠశాల ఆవరణంలో అభినందన సభ ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా హెచ్ఎం మల్లేశ్వరరావు, ఉపాధ్యాయ సిబ్బంది వ్యాయామ ఉపాధ్యాయుడు దీనరావుకు ఘనంగా సత్కరించారు. అనంతరం హెచ్ఎం మల్లేశ్వరరావు మాట్లాడుతూ దీనరావు సేవలు మరింత ఎక్కువ మందికి అందించి ఇంకా ఉన్నత పదవులు పొందాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయ సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.